

పద్నాలుగు వందల నలభై రెండు నిమిషాలు
రూ॥100/- పేజీలు:96
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 08, సంచిక: 36 | శుక్రవారం | 03-01-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ‘సావిత్రి బాయి ఫూలే’ జయంతి

సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు ‘సావిత్రి భాయిపూలే’ జయంతిని ఇక నుంచి ప్రతి ఏటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శుక్రవారం సావిత్రిభాయిపూలే జయంతిని అధికారికంగామహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

### ఫార్ములా ఈ - కార్ రేసు కేసు
## నిందితులకు ‘ఇడి’ మరోసారి నోటీసులు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫార్ములా ఈ –కార్ రేసు కేసులో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. గురువారం ఇడి అధికారుల ముందు విచారణకు హాజరుకావాల్సిన నిందితుల్లో ఒకరైన హెచ్‌ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డి గైర్హాజరయ్యారు. విచారణకు వచ్చేందుకు తనకు కొంత సమయం కావాలని ఇడి అధికారులకు అతను మెయిల్ పెట్టారు. అయితే ఇందుకు స్పందించిన ఇడి అధికారులు బిఎల్‌ఎన్‌రెడ్డికి తాజాగా మరో నోటీసు జారీ చేశారు . ఈ నెల 8,9 తేదీల్లో తప్పకుండా విచారణకు హాజరుకావాలని ఇడి అధికారులు నోటీసులో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా. 2న బిఎల్‌ఎన్ రెడ్డి, 3న అరవింద్ కుమార్, జనవరి 7న కెటిఆర్‌ను విచారించాలని ఇడి ప్లాన్ చేసిన విషయం తెలిసిందే.ఈనెల 8,9 తేదీల్లో విచారణకు తప్పనిసరిగా రావాలని కోరింది. మరోవైపు నేడు అరవింద్ కుమార్, ఈ నెల 7న కెటిఆర్ విచారణకు హాజరవుతారా అనేది చర్చకు దారి తీసింది.

## ప్రశాంతంగా ‘టెట్’

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత టెట్ (టిజి టెట్ ) పరీక్షలు మొదటి రోజు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9 గంటలకు జరిగిన పేపర్ 2 సోషల్ స్టడీస్ పరీక్షకు 72.25 శాతం మంది హాజరవ్వగా మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన పరీక్షకు 75.68 శాతం మంది హాజరయ్యారు. టెట్ పరీక్షలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. మొదటి పరీక్షకు మొత్తం 12,815 మంది అభ్యర్థులకుగాను 9259 మంది మాత్రమే హాజరవ్వగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 12,734 మంది అభ్యర్థులకు గాను 9637 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు.



### 5 నుంచి 7 వరకు
# రైతు భరోసాకు దరఖాస్తులు?

● 4వ తేదిన జరిగే మంత్రివర్గంలో తుది నిర్ణయం ● సాగుచేసిన ప్రతి రైతుకూ రైతు భరోసా ఇవ్వాలని క్యాబినేట్ సబ్ కమిటీ సూత్రప్రాయ అభిప్రాయం ● దరఖాస్తుల స్వీకరణ తర్వాత ఫీల్డ్ సర్వే

ప్రజాపక్షం/హైదరాబాద్ :



రైతు భరోసా అమలుకు మరో ముందడుగు పడింది. సంక్రాంతి నుంచి రైతు ఖాతాలలో డబ్బులను జమ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో గురువారం రైతు భరోసాపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశమైంది.సబ్ కమిటీ చైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ సూత్రప్రాయంగా అభిప్రాయపడింది. ఈ నెల 4న మంత్రివర్గ సమావేశం జరగనుండడంతో ఈ అభిప్రాయాన్ని మంత్రివర్గం ముందు పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. రైతు భరోసాకు మరోసారి రైతులను నుంచి దరఖాస్తులను స్వీకరించాలని, రైతు భరోసాపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక మండలాన్ని మూడు విభాగాలుగా చేసి 5,6,7 తేదీల్లో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి.. రైతు భరోసా కోసం దరఖాస్తులు ఆహ్వానించాలని అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు బంధులా కాకుండా నిజమైన రైతులకు సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాలని నిర్ణయించిన ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ తర్వాత అధికారులు ఫీల్డ్ తరువాయి 2లో

# క్షమాపణ చాలదు

రాజీనామా చేయాల్సిందే...

మణిపూర్ ముఖ్యమంత్రికి సిపిఐ డిమాండ్

బాధ్యతాయుత పాలనలో బైరెన్‌సింగ్‌ది ఘోరవైఫల్యం





**ఇంఫాల్ :** మణిపూర్‌లో ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న మారణహోమానికి ఆ రాష్ట్రముఖ్యమంత్రి క్షమాపణచెప్పి ఊరుకుంటే సరిపోదని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) స్పష్టం చేసింది. ప్రజలే కేంద్ర బిందువుగనుక తిరిగి వారిని ఆశ్రయించేందుకు వీలు కల్పించడంకోసం ఆయన రాజీనామా చేయక తప్పదని సిపిఐ డిమాండ్ చేసింది. ఈశాన్య ప్రాంత రాష్ట్రం మణిపూర్‌లో జాతులమధ్య జరుగుతున్న హింసాత్మక పోరాటాన్ని అదుపుచేయడంలో బైరెన్‌సింగ్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ ఒక ప్రకటనలో గరువారంనాడు విమర్శించింది. ఆ రాష్ట్రంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందనడానికి అక్కడి పరిస్థితులే అద్దంపడుతున్నాయని పేర్కొంది. ‘శాంతి భద్రతలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది, పౌరులకు ఎంతమాత్రం రక్షణ ఇవ్వడంలేదు, వారికి న్యాయం జరగడంలేదు, ఈ కారణంగానే ప్రజలకు అభద్రత, తీవ్ర కష్టాలు వాటిల్లాయి, ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు బైరెన్‌సింగ్ క్షమాపణ చెప్పారంటే అది ఆ రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభం తీవ్రతను స్పష్టం చేస్తోం ది, మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్ళు, సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్పష్టంగా తేలిపోయింది’ అని సిపిఐ విమర్శించింది. ఆత్మపరిశీలన చేసుకుని, తప్పులు సరిదిద్దుకుని అర్థవంతమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో కూడా ముఖ్యమంత్రి బైరెన్‌సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది’ అని సిపిఐ విమర్శించింది.‘జాతులమధ్య చర్చల ను ప్రోత్సహించే ఎలాంటి నిర్మాణాత్మక చర్యలనూ ప్రభుత్వం తీసుకోలేదు, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభంవల్ల సామాజికంగా ఏర్పడిన లోతైన గాయాన్ని మాన్పేందుకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదు, సమస్య పరిష్కారానికి బైరెన్‌సింగ్ ప్రభు త్వం ఎంతమాత్రం సుముఖత వ్యక్తం చేయడంలేదు, వివిధ జాతులమధ్య చర్చలకు వీలుగా ఆయా ప్రతినిధులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర రాజకీయ పరిష్కారం సాధించేందుకు, అందులో వారిని భాగస్వాములను చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయడంలేదు. అందువల్ల ముఖ్యమంత్రి పదవిలో కూర్చుని నూతన సంవత్సరారంభంరోజున బైరెన్ సింగ్ ప్రజలకు క్షమాపణ చెప్పినంతమాత్రాన సరిపోదు, ఆయనది క్రియారాహిత్యం, పదవికి రాజీనామా చేయాల్సిందే’’ అని భారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేసింది. ‘ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల్లోలిత మణిపూర్ రాష్ట్రంలో పర్యటించేందుకు సుముఖ వ్యక్తం చేయడంలేదు, పర్యటన చేయమని చేస్తున్న విజ్ఞప్తులను పదే పదే తిరస్కరిస్తున్నారు. పర్యటించి ప్రత్యక్షంగా పరిస్థితులు చూసి సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇష్టపడటంలేదంటే మణిపూర్ ప్రజలపట్ల ఎంతమాత్రం పట్టింపు, ఆందోళన లేదన్న విషయం స్పష్టం అవుతున్నది’’ అని సిపిఐ విమర్శించింది. ‘‘మణిపూర్ రాష్ట్ర ప్రజలకు బాధ్యతాయుతమైన, దృఢమైన, జవాబుదారీతో కూడిన పరిపాలన అందించాలి, అందుకు మణిపూర్ ప్రజలు సంపూర్ణంగా అర్హులు, కానీ అలాంటి జవాబుదారీ ప్రభుత్వాన్ని అందించడంలో బైరెన్‌సింగ్ ఘోరంగా విఫలమయ్యారు’’ అని సిపిఐ తరువాయి 2లో



### సిఎంఆర్ కాలేజి హాస్టల్ బాత్రూమ్‌లో
# దృశ్యాల చిత్రీకరణ

భగ్గుమన్న విద్యార్థినులు

రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్

పోలీసుల అదుపులో ఐదుగురు అనుమానితులు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యా సంస్థల్లో ఒకటైన సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్తల్లోకి ఎక్కింది. విద్యార్థినుల హాస్టల్ గదుల్లో వీడియోల చిత్రీకరణ వ్యవహారం వెలుగులోకి రావడం సంచలనం సృష్టించింది. మేడ్చల్‌లోని సిఎంఆర్ ఐటి కళాశాల మహిళా హాస్టల్‌లోని బాత్రూమ్‌లో తాము స్నానాలు చేస్తుండగా వెనక భాగాన ఉన్న ఓ వెంటిలేటర్ ద్వారా అపరిచితులు వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ ఒక విద్యార్థిని తన స్నేహితులకు తెలియజేయటంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. అక్కడ తచ్చాడుతున్న ఓ వ్యక్తి కదలికలను తాను గమనించానని




ఆ విద్యార్థిని తన స్నేహితులకు వెల్లడించడంతో ఆందోళనకు దారితీసింది. మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులంతా ఈవెంట్ పూర్తి చేసుకొని తమ తమ గదులకు రాత్రి ఒంటి గంట సమయంలో వచ్చారు. స్నానం చేస్తున్న సమయంలో ఒక గుర్తుతెలియన వ్యక్తి వీడియో చిత్రీకరిస్తున్నది గమనించిన విద్యార్థిని తన తోటి విద్యార్థినులకు తెలియజేసింది. దీంతో వారంతా హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి వరకు తమ ఫిర్యాదుపై కళాశాల యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన విద్యార్థినులు బుధవారం రాత్రి నుండి ఆందోళన ప్రారంభించారు. తమకు హాస్టల్‌లో భద్రత లోపించిందని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పెద్దపెట్టున నినదించారు. విద్యార్థినుల ఆందోళనలో విద్యార్థి సంఘాలు సైతం భాగస్వామ్యులయ్యారు. ఎబివిపి మహిళా సంఘ విద్యార్థినులు ఒక్కసారిగా గేటు దూకి లోపలి వైపు వేసిన తాళాలు పగులగొట్టి మిగిలిన తరువాయి 2లో

### మను బాకర్, గుకేశ్‌కు
# ఖేల్‌రత్న




● మరో ఇద్దరు ఒలింపిక్ విన్నర్స్ హర్మన్ ప్రీత్‌సింగ్, ప్రవీణ్ కుమార్ కూడా.. ● 32మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ● వరంగల్ వాసి పారా అథ్లెటిక్ జీవాంజి దీప్తికి అర్జున అవార్డు ● ఈ నెల 17న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ప్రదానం

**న్యూఢిల్లీ :** భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్ ప్రీత్‌సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32 మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ టి64 విభాగంలో బంగారు పతకం సాధించాడు.

**అర్జున అవార్డులు వీరికే..**

జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్, అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతు (బాక్సింగ్), తరువాయి 2లో

## దీప్తి జీవాంజికి సిఎం అభినందనలు

ప్రజాపక్షం / హైదరాబాద్

పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో తరువాయి 2లో


ఫైల్ ఫొటో

### డల్లేవాల్ దీక్షపై మీడియాలో
# తప్పుడు అభిప్రాయ సృష్టి

పంజాబ్ అధికారులు, పలువురు రైతునేతలపై సుప్రీంకోర్టు ‘గరం’


నిరసనను విచ్ఛిన్నం చేయమని కోర్టు ఎప్పుడూ ఆదేశించలేదని స్పష్టీకరణ

ఈనెల 6న తదుపరి విచారణ



**న్యూఢిల్లీ /చండీగఢ్ :** రైతు నాయకుడు జగ్‌జిత్‌సింగ్ డల్లేవాల్ నిరాహారదీక్షను భగ్నం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు, రైతునాయకులు మీడియా ద్వారా తప్పుడు అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని గురువారం సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన దిస్వభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా మాట్లాడుతూ డల్లేవాల్ నిరసనను విచ్ఛిన్నం చేయమని కోర్టు ఎప్పుడూ ఆదేశించలేదని, అయితే అతడి ఆరోగ్యం గురించి మాత్రమే స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని వివరించింది. డల్లేవాల్‌కు అత్యవసరంగా వైద్య సహాయం అందించాలని ధర్మాసనం కోరుతోందని పేర్కొంది. పంజాబ్ ప్రభుత్వ అధికారులు ఈ విషయంలో ఎక్కువ ప్రయత్నాలు చేస్తున్నట్లు తాము చెప్పదలచుకోలేదని, తరువాయి 12లో





### 40 ఏళ్ల తర్వాత భోపాల్ ఫ్యాక్టరీ నుంచి
# విషపూరిత వ్యర్థాల తరలింపు

**భోపాల్ :** భోపాల్ గ్యాస్ దుర్ఘటన తర్వాత యూనియన్ క్బాడ్ సంస్థ ఆవరణలో దాదాపు 40 ఏళ్లుగా పడివున్న 377 టన్నుల విషపూరిత వ్యర్థాలను తాజాగా అధికారులు తరలించారు. ఈ ప్రమాదకర వ్యర్థాలను ధార్ జిల్లాలో ఉన్న పీతంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాకు తరలించినట్లు అధికారులు తెలిపారు. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలోని విషపూరిత వ్యర్థాలు నింపిన 12 సీల్డ్ కంటైనర్ ట్రక్కులు బుధవారం రాత్రి 9గంటలకు భోపాల్‌కు 250 కి.మీ దూరంలో ఉన్న పీతంపూర్‌కు బయలుదేరాయి. ఈ ట్రక్కులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు ప్రత్యేక గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య వ్యర్థాలతో నిండిన ఉన్న ట్రక్కులు గురువారం తెల్లవారుజామున 4.30 గంటలకు పీతంపూర్‌లోని ఇండస్ట్రియల్ తరువాయి 2లో

### ‘నీట్-యుజి పరీక్ష’పై
# నిపుణుల కమిటీ సిఫారసులు అమలు

సుప్రీంకోర్టు ధర్మాసనానికి కేంద్రం వెల్లడి




**న్యూఢిల్లీ :** గత ఏడాది నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ అండర్‌గ్రాడ్యుయేట్ (నీట్‌యుజి)ను నిర్వహించడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) పనితీరును సమీక్షిస్తూ పరీక్ష సంస్కరణలపై ఏడుగురు సభ్యుల నిపుణుల ప్యానెల్ సూచించిన దిద్దుబాటు చర్యలను అమలు చేస్తామని గురువారం కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. 2024నాటి వివాదాస్పద నీట్ అండర్‌గ్రాడ్యుయేట్‌ను విశ్లేషించడానికి గత తరువాయి 12లో

# ప్రపంచదేశాల్లో నవ్వులపాలైన అమెరికా

## అసమర్థ నాయకత్వంవల్లే ఉగ్ర దాడులు
## డెమొక్రాట్లు సిగ్గుతో తలదించుకోవాలి : ట్రంప్




**వాషింగ్టన్ :** అమెరికాకు బలహీనమైన నాయకత్వం ఉండటంవల్ల, అసలు సరైన నాయకుడే లేకపోవడంవల్ల ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని కాబోయే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విరుచుకుపడారు. బుధవారం న్యూ ఇయర్స్ డే సందర్భంగా జరిగిన రెండు ఉగ్రవాద దాడులను పరోక్షంగా ప్రస్తావిస్తూ సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ పైవిధంగా పోస్టింగు పెట్టారు. జాతీయ భద్రత, దేశ క్షేమం, దేశ ప్రజాస్వామ్యం హింసకుగురై నాశనమవుతోందని విమర్శించారు. డెమొక్రాట్లు సిగ్గుతో తలదించుకోవాలని, సిఐఎ అసలు ఏనాడో రంగంలోకి దిగి ఉండాల్సిందనీ, కానీ ఇప్పటికే చాలా ఆలస్యమైపోయిందని ఆయన పేర్కొన్నారు. సరిహద్దులు తెరచి ఉన్నందువల్ల, విపరీతమైన వలసల వల్లనే ఇదంతా జరుగుతోందని ట్రంప్ విమర్శించారు. అమెరికా నాశనమైపోతోందనీ, ఒక రకంగా దేశంలో నాయకుడే లేడనీ, ప్రపంచంలో మన దేశం నవ్వులపాలైందని ఆయన అధికార డెమొక్రటిక్‌పార్టీ నాయకులమీద విమర్శల దాడి చేశారు. సరిహ ద్దులను ఇలా బాహాటంగా తెరచి ఉంచకుండా జాగ్రత్తగా ఉంటే ఇలా జరిగేదే కాదనీ, ఇదంతా నాయకత్వ అసమర్థతేననీ అన్నారు. ఐతే ఆయన ఎక్కడా ఉగ్రవాద దాడుల గురించి ప్రముఖంగా ప్రస్తావించలేదు. ఎఫ్‌బిఐగానీ, డిఓజెగానీ, డెమొక్రాట్ల ప్రభుత్వం గానీ తమ పనులు తాము చేయడంలేదని, అందుకే ఇలా జరుగుతోందన్నారు. ఈ పదవులలో ఉన్నవారంతా అసమర్థులూ, అవినీతిపరులూ, ప్రతిపక్షాలపైన నిత్యం విమర్శలు చేసేవాళ్ళు ప్రత్యేకంగా నామీద గురిపెట్టి విమర్శలు చేయడం తప్ప పరిపాలన తెలియని వాళ్ళని ట్రంప్ విమర్శించారు.

### ఉగ్రవాదులుగా మాజీ సైనికులు.. దాడుల్లో 16 మంది మృతి

అమెరికాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మూడు ఘటనలు జరిగాయి. ఈ ఘటనల్లో 15 మంది మరణించగా, 48 మంది గాయపడ్డారు. 15 మంది మరణానికి కారణమైన అమెరికా ఆర్మీలో పనిచేసిన, ఉగ్రవాదిగా అనుమానిస్తున్న వ్యక్తిని పోలీసు లు కాల్చి చంపారు.కాగాట్రంప్ హోటల్ వద్ద జరిగిన టెస్లాసైబర్ ట్రక్ బ్లాస్ట్‌కు కూడాఅమెరికా మాజీ సైనికుడు మాథ్యూ లైవెల్స్‌బెర్గర్ (37)గా ఎఫ్ బిఐ సందేహించి ఆరా తీస్తోంది. ఈ హింసాత్మక ఘటనల తో అమెరికా వణికిపోతున్నది. వీటిల్లో ఒక ఘటన న్యూ ఓర్లియన్స్‌లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటలకు జరిగింది.మరొకటి లాస్‌వేగాస్‌లో ట్రంప్ హోటల్‌బయట జరిగింది. మరో ఘట న న్యూయార్క్ లోని క్వీన్స్ నైట్‌క్లబ్‌లో జరిగింది. ఈ నైట్‌క్లబ్‌లో గన్‌మెన్ కాల్పులకు తెగబడటంతో 11 మంది గాయపడ్డారు. ఆమెరికా మాజీ సైనికుడు లారీకి ఐఎస్ఐఎస్ ఉగ్రవాదుల జెండాను కట్టుకుని పాదచారుల మార్గంలోకి దూసుకువచ్చి 15 మందిని హతమార్చాడు. ఈ ఘటనలో మరో 30 మంది గాయపడ్డారు.బౌర్బాన్ వీధిలో ఈఘటన జరిగింది. ఈలారీ నడిపిన వ్యక్తిని అమెరికాకు చెందిన మాజీ సైనికుడు షంషుద్దీన్ జబ్బార్ (42)గా గుర్తించారు. అతడిని పోలీసులు హతమార్చారు. ఇతగాడు గతంలోఆఫ్ఘానిస్థాన్‌లో పనిచేశాడు. ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌తో సంబంధాలు ఉన్నాయనీ,ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడటంలో ఇంకా అనేకమంది సహాయం చేసి ఉంటారనీ ఎఫ్‌బిఐ అనుమానిస్తున్నది.ఐతే ఈట్రక్ డాడికిపాల్పడిన జబ్బార్ సోషల్ మీడియాలో తనను తాను రియల్ ఎస్టేట్‌ఏజంటుగా పరిచయం చేసుకున్నాడు. ఇదిలాఉండగా, టెస్లాకు చెందిన ఒక సైబర్ ట్రక్ లాస్ వేగాస్‌లో డోనాల్డ్ ట్రంప్‌కు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ బయట పేలిపోయింది. ఐతే ఈ పేలుడువల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం కలగలేదు. మరో ఏడుగురు గాయపడ్డారు. కొలరాడోలో అద్దెకు తీసుకున్న ఈ వాహనాన్ని లాస్ వేగాస్ వరకూ తీసుకువచ్చి పేలుడుకు గురిచేశారు. లాస్‌వేగాస్‌లో, న్యూ ఓర్లియన్స్‌లో జరిగిన ఈ రెండు సంఘటనలకూ మధ్య పరస్పర సంబంధం ఉందనీ, ఉద్దేశపూర్వకంగానే ఈ ఘటనలు జరిగాయనీ ఎఫ్‌బిఐ అనుమానిస్తున్నది. ఆ దిశగా దర్యాప్తు జరుగుతోంది. కాగా ఈ ఉగ్ర దాడుల ఘటనలపై అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర సంతాపాలు తెలియజేశారు. కాగా, విర్జీనియాలో ఎఫ్‌బిఐ అధికారులు ఒక వ్యవసాయ క్షేత్రంలోచరిత్రలో ఎన్నడూలేనివిధంగా 150 బాంబులను స్వాధీనం చేసుకున్నారు. ఇలా స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటిసారి. ఈ కేసులో ఒక వ్యక్తిని కుటుంబంతో సహా పట్టుకున్నారు.

# ముజిబుర్ రెహ్మాన్ ఇక బంగ్లా జాతిపిత కాదు






## పాఠ్యపుస్తకాల్లో చరిత్ర మార్పులు

**ఢాకా:** బంగ్లాదేశ్ పాఠ్యపుస్తకాలలో పెద్ద మార్పులు వచ్చాయి. ఈ కొత్త సంవత్సరంలోనే ఈ సిలబస్‌ను అ మలు చేస్తారు. బంగ్లాదేశ్ జాతిపితగా ముజిబుర్ రెహ్మాన్ పేరు మాయం అవుతుంది. దీంతో షేక్ హసీనా కుటుంబం ప్రాధాన్యం వచ్చే తరాలలో మసకబారుతుంది. షేక్ హసీనా ప్రధానమంత్రిగా ఉండగా 2022లో అమలులోకి వచ్చిన పాఠ్యా ంశాలన్నీ రద్దయ్యా యి. 2012 నాటి పాఠ్యాంశాలు పునరుద్ధరించారు. ఇక మీదట జియావుర్ రెహ్మాన్‌ను బంగ్లాదేశ్ మాజీ మిలిటరీ ఆఫీసర్‌గా విద్యార్థులకు పరిచయం అవుతారు. "ఆయన దేశ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా భర్త కూడా..." అని ఆ పాఠ్యాంశాలలో ఉంటుంది. జియావుర్ రెహ్మాన్ దేశానికి ఆరో అధ్యక్షుడనీ, 1971లో బంగ్లాదేశ్‌ను ఆయన స్వతంత్రదేశంగా ప్రకటించాడనీ పాఠ్యాంశాలలో ఉంటుంది. ఒకటినుండీ మూడో తరగతి వరకూ పాఠ్యాంశాలలో మార్పు ఉండదు, నాలుగు నుండీ తొమ్మిదో తరగతివారకూ పాఠాలలో మార్పులుంటాయి, ఇక మరో 33 పాఠ్యపుస్తకాలను మార్పు చేసే విషయంపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో నిపుణులైన సభ్యులను తాత్కాలిక ప్రభుత్వమే నియమిస్తుంది. అదేవిధంగా బంగ్లాదేశ్‌లో ఇద్దరు ప్రముఖ ర్యాపర్స్ హన్నన్, షెజాన్‌లు కొత్త పాఠ్యపుస్తకాలలో చోటు సంపాదించుకున్నారు.




# కృత్రిమ మేధతో హాంకాంగ్ వలసకాల స్మృతులు

**హాంకాంగ్:**కృత్రిమ మేధ(ఎ.ఐ) సమాజంలో సకల జీవన విధానాలను ప్రభావితం చేస్తున్నది. ఎ.ఐ సహాయంతో అనేకమంది కొత్తతరం చిత్రకళాకారులు అవతరిస్తున్నారు. వారుతమ గతస్మృతులు, భవిష్యత్‌ను, వర్తమానాన్ని తమ వాస్తవాలకు అనుగుణంగా కృత్రిమ మే ధ ద్వారా చిత్రీకరిస్తున్నారు.అలాంటి వందలమంది కృ త్రిమ మేధ చిత్రకళాకారులలలో ఒకరు43 ఏళ్ళ మహిళ బయాంకా సే.బ్రిటిష్ వలసకాలంలో తన బాల్యంలో హాంకాంగ్‌లో ఉన్న కార్మికుల దుర్భర పరిస్థితులను ఆమె గుర్తుచేసుకుంటూ కృత్రిమ మేధ ద్వారా ఒక ప్రత్యామ్నా హాంగ్ కాంగ్ ఆకాశహర్మ్యాలను ఆమె సృష్టించారు. ఆనాటి పరిస్థితులు ఇప్పటికీ అనేకమంది హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. ఆమె తన కృత్రిమ మేధ చిత్రాల ద్వారా ఒక ప్రత్యామ్నాయ హాంకాంగ్‌ను సృష్టించి అందరికళ్ళకూ కట్టారు. దక్షిణ చైనా సముద్రతీరంలో ఉన్న ఈ నగరం అత్యంత ఖరీదైన ఆకాశహర్మ్యాలకు, అతిలోతైన ఓడరేవులకు కిక్కిరిపోయిన వలసకార్మికులకు, వారి జీవనానికి అద్దంపడుతుంది. 80 గజాల స్థలంలో అనేక అంతస్తులు కట్టిన నిర్మాణంపైన ముగ్గురు వలస చైనీయులు పీటలు వేసుకుని కూర్చున్న కృత్రిమమేధ చిత్రం ఇప్పుడు హాల్‌చల్ చేస్తున్నది. ఇలా ంటి ఎ. ఐ ఆర్టిస్టుల సంఖ్య ఇప్పుడు గణనీయంగా పెరుగుతున్నది.


# జేన్ ఆస్టిన్ 250వ జయంతి సందడి

**వించెస్టర్ :** ప్రముఖ ఆంగ్ల నవలా రచయిత్రి జేన్ ఆస్టిన్ 250వ జయంతి సంవత్సరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ ఏడాది చివరి వరకూ ప్రపంచవ్యాప్తంగా బ్రిటన్‌కు వచ్చే రచయితలు అక్కడ సందడి చేయబోతున్నారు. పైగా మొట్ట మొదటిసారి హాంషైర్‌లోని కెథెడ్రల్ నగరం వించెస్టర్‌లో ఉన్న జేన్ ఆస్టిన్ నివాసాన్ని ఆమె అభిమానుల ప్రవేశానికి అనుమతించనున్నారు. దీంతో ప్రపంచ దేశాల నుండి వేలసంఖ్యలో జేన్ ఆస్టిన్ అభిమానులు ఈ ఏడాది చివరివరకూ తరలిరా నున్నారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద పెద్ద సెమినార్లు, చర్చలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వించెస్టర్‌లోని నెంబర్–8 కాలేజ్ స్ట్రీట్‌లోని ఆమె నివాసంలో సాహిత్యాభిమానులకోసం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆమె ఆరుగురు మేనల్లుళ్ళు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఆమెకు విపరీతంగా అభిమానులు ఉన్నారు. ఆమె మరణించిన ఆమె జన్మస్థలం వీధిలోనే 1,00,000 పౌండ్ల ఖర్చుతో జేన్ ఆస్టిన్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఆమె జన్మించిన గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనేకచోట్ల పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. 1975 డిసెంబరు 16వ తేదీన వించెస్టర్‌లో జన్మించిన జేన్ ఆస్టిన్ జన్మించారు. 1817 జులై 18వ తేదీన ఆమె తన 41వ యేట మరణించారు. 2025 డిసెంబరు 16వ తేదీనాటికి ఆమె జన్మించి 250 సంవత్సరాలు పూర్తి అవుతాయి. స్టీవెన్టన్‌లో ఎగువ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన జేన్ ఆస్టిన్ 18వ శతాబ్దంనాటి బ్రిటిష్ కుటుంబ, సామాజిక జీవన విధానాన్ని ప్రతిబింబించే ఎన్నో నవలు రాశారు. ఈ నవలలన్నీ ఆమెకు చిరకాల కీర్తి ప్రతిష్టలను ఆర్జించిపెట్టాయి. ఆనాటి బ్రిటిష్ సమాజంలో ఆడపిల్లల మనస్తత్వాలు, వారి ప్రేమలు, పెళ్ళిళ్ళు, ఆడపిల్లలకు మగవారిపై ఉండే ద్వేషాలు,ఆనాటి తల్లిదండ్రుల మనోవేదనలు ఆమె నవలల్లో ప్రముఖంగా కనిపిస్తాయి. ఆమె రాసిన ఆరు పెద్ద నవలలుఆమెను ఒకరకంగా 'సాహిత్యసింహం!'గా మార్చాయి.




## ఖేల్‌రత్న
(మొదటి పేజీ తరువాయి)

స్వీటీ బురా (బాక్సింగ్), వంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్ జీత్‌సింగ్ (హాకీ), స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్ జోత్ సింగ్ (షూటింగ్), అభయ్‌సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్), అమన్ (రెజ్లింగ్), రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్), ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్), జీవాంజి దీప్తి (పారా అథ్లెటిక్స్), అజీత్ సింగ్ (పారా అథ్లెటిక్స్), సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్), ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్), హెచ్. హోకాటో సీమ (పారా అథ్లెటిక్స్) సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్), మనీశా రాందాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో), మోనా అగర్వాల్ (పారా షూటింగ్), రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)

**అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్)**

సుచా సింగ్ (అథ్లెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్

దోణాచార్య అవార్డులు (కోచ్‌లు)

సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ)

**లైఫ్‌టైం కేటగిరీలో..**

మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్ బాల్ )

## సిఎం అభినందనలు
(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ముఖ్యమంత్రి ఒక కోటి రూపాయలను, కోచ్ నాగపురి రమేష్‌కు రూ.10 లక్షల నగదు బహుమతిని గతంలోనే అందజేశారు. అదే సమయంలో దీప్తి గ్రూప్2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. 2024 లో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

**మంత్రి కొండా సురేఖ హర్షం**

పారిస్ లో జరిగిన పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కుంగిపోకుండా, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ అన్నారు. దీప్తి జీవాంజికి తమ సహకారం ఎల్లవేళలా వుంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యాచరణలో భాగంగా ఈ మధ్యే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్టట్స్ యూనివర్సిటీ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. సిఎం కప్ పేరుతో పోటీలు నిర్వహించి గ్రామీణుల్లో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామని అన్నారు. త్వరలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని తీసుకువచ్చి దేశంలోనే క్రీడల రాజధానిగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# పెన్షనర్లకు నగదు రహిత చికిత్స
## "మెడికల్ రీయింబర్స్‌మెంట్ గరిష్ట పరిమితిని పెంచండి"



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వపెన్షనర్లకు ఇహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్య చికిత్స, మెడికల్ రి ఇంబర్స్‌మెంట్ గరిష్ట పరిమితిని పెంచి, సకాలంలో ఆ బిల్లులను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌జిఆర్‌ఇఎ) ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 21న హైదరాబాద్, ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ వద్ద పెన్షనర్లతో నిరసన దీక్ష చేపట్టనున్నట్టు వారు స్పష్టం చేశారు. ఈ మేరకు టిఎస్‌జిఆర్‌ఇఎ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో ఇహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్య చికిత్సలు అందించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని గత ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినా, పదేళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఆ ఉత్తర్వులను అమలు చేయడం లేదని ఆరోపించారు. తమ మూలవేతనం నుంచి ఒక శాతం సొమ్మును మినహాయించి ఎంప్లాయిస్ హెల్త్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, అమలు చేయాలని, లేదా హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ ద్వారానైనా నగదు రహిత వైద్య సేవలను అందించాలని, ప్రతి జిల్లాల్లో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## విషపూరిత వ్యర్థాల తరలింపు
(మొదటి పేజీ తరువాయి)

ఏరియాకు చేరుకున్నాయని ధార్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ట్రక్కులను పీతంపూర్‌లోని ఫ్యాక్టరీ క్యాంపస్‌లో ఉంచామని పేర్కొన్నారు. విషపూరిత వ్యర్థాలతో నిండిన ఉన్న ట్రక్కులు ఏడు గంటలు ప్రయాణించి ధార్ జిల్లాలోని పీతంపూర్ పారిశ్రామిక ప్రాంతానికి చేరుకున్నాయని రాష్ట్ర గ్యాస్ రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ తెలిపారు. అందుకు కోసం గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 'యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలోని వ్యర్థాలను ప్యాకింగ్, లోడింగ్ చేసే ప్రక్రియలో ఆదివారం నుంచి బుధవారం రాత్రి వరకు దాదాపు 100 మంది కార్మికులు పాల్గొన్నారు. ఇందుకోసం ఒక్కో కార్మికుడు అరగంట పాటు షిఫ్టులో పనిచేశారు. ప్రతీసారి షిఫ్టు పూర్తికాగానే ఆయా కార్మికులకు హెల్త్ చెకప్స్ చేయించాం.' అని స్వతంత్ర కుమార్ సింగ్ తెలిపారు.

**హైకోర్టు ఆగ్రహం**

యూనియన్ కార్బైడ్ సంస్థలో పేరుకుపోయిన విషపూరిత వ్యర్థాలను తొలగించకపోవడంపై మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవలే అధికారులను మందలించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు యూనియన్ క్యార్బైడ్ సంస్థలోని వ్యర్థాలను ఎందుకు తొలిగించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కార నేరం కింద కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించింది. అలాగే ప్రమాదకర వ్యర్థాలను తొలగించడానికి నాలుగు వారాల డెడ్‌లైన్‌ను విధించింది. దీంతో అధికారులు తాజాగా భోపాల్ ఫ్యాక్టరీలోని వ్యర్థాలను పీతంపూర్ పారిశ్రామిక ప్రాంతానికి తరలించారు.

**కేంద్ర, రాష్ట్ర అధికారుల సమక్షంలో**

పీతంపూర్ పారిశ్రామిక కారిడార్ డిస్పోజల్ యూనిట్‌లో తొలుత కొంత మొత్తంలో వ్యర్థాలను ప్రత్యేకంగా దహనం చేస్తామని రాష్ట్ర గ్యాస్ రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ వెల్లడించారు. తర్వాత వచ్చే బూడిదలో కూడా ఏమైనా రసాయనాలు ఉన్నాయేమో పరీక్షలు జరుపుతామన్నారు. అంతా బాగానే ఉందని తేలితే 3నెలల్లో వ్యర్థాలను దహనం చేస్తామని, లేదంటే 9 నెలల సమయం పట్టొచ్చని అన్నారు. వ్యర్థాలను దహనం చేయగా వచ్చిన బూడిదను రెండంచెల్లో భద్రపరిచి భూస్థాపితం చేస్తామని చెప్పారు. ఈ బూడిద ఎక్కడా భూమిని తాకకుండా, నీటిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకొంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారుల పర్యవేక్షణలో నిపుణుల బృందం ఈ ప్రక్రియను చేపడుతుందని వెల్లడించారు.

**'ఎటువంటి ఆందోళన అవసరం లేదు'**

2015లో పీతంపూర్‌లో 10 టన్నుల యూనియన్ క్యార్బైడ్ వ్యర్థాలను ప్రయోగాత్మకంగా కాల్చివేశారని, ఆ తర్వాత చుట్టుపక్కల గ్రామాల్లోని మట్టి, భూగర్భ జలాలు, నీటి వనరులు కలుషితమయ్యాయని కొందరు సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు. తాజాగా సింగ్ ఆ ఆరోపణలను తోసిపుచ్చారు. 2015లో జరిగిన పరీక్షల ఆధారంగానే తాజాగా ప్రమాదకర వ్యర్థాలను తరలిస్తున్నట్లు చెప్పారు. స్థానికులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

**వేలాది మంది మృతి**

1984 డిసెంబరు 3న (డిసెంబరు 2 అర్ధరాత్రి దాటిన తర్వాత) భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో అత్యంత ప్రమాదకర మిథైల్ ఐసోసైనేట్ వాయువు లీకైంది. ఈ ప్రమాదంలో దాదాపు 5,479 మంది మరణించారు. వేలాది మంది తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడ్డారు.

## క్షమాపణ చాలదు(మొదటి పేజీ తరువాయి)

ఆ ప్రకటనలో విమర్శించింది. "ముఖ్యమంత్రి బైరెన్‌సింగ్ రాజీనామా అనివార్యం, మణిపూర్ రాష్ట్ర పాలనాయంత్రాంగంలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే రాజీనామా తప్పనిసరి, ప్రజలే కేంద్ర బిందువుగా ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, తిరిగి వారిని ఆశ్రయించేందుకు వీలుగా బైరెన్‌సింగ్ తన పదవికి రాజీనామా చేయాలి" అని సిపిఐ డిమాండ్ చేసింది. మణిపూర్‌లో ఘర్షణల కారణంగా ఇప్పటివరకూ 250 మంది ప్రాణాలు కోల్పోయారు. అన్ని జాతలకు చెందిన వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. గతాన్ని మరచిపోదామనీ, తాజాగా మళ్ళీ పునఃప్రారంభం చేద్దామని నూతన సంవత్సర సందేశం పేరుతో మణిపూర్ ముఖ్యమంత్రి బైరెన్‌సింగ్ ఒక ప్రకటన చేయడంతో సిపిఐ పైవిధంగా స్పందించింది.

## దరఖాస్తులు ?(మొదటి పేజీ తరువాయి)

సర్వే సైతం నిర్వహించనున్నారు.అదేవిధంగా శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు చేసిన భూములను గుర్తించనున్నారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆయా ఏజెన్సీలతో ఇటీవలే సమావేశం సైతం నిర్వహించారు. రైతుల దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ సర్వేతో పాటు శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా అన్ని సక్రమంగా ఉన్న భూములకు సంబంధించి రైతులకు జనవరి 14వ తేదీ నుంచి రైతు భరోసా కింద పంట సహాయాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో 1.30 కోట్ల ఎకరాల భూమి సాగులో ఉన్నట్లు ప్రభుత్వ అంచన.

## దృశ్యాల చిత్రీకరణ
(మొదటి పేజీ తరువాయి)

వారినందరిని లోపలికి తీసుకొని వెళ్లారు. ఈ విషయం విద్యార్థినుల తల్లిదండ్రులకు సైతం తెలిసి ఒక్కరొక్కరుగా అక్కడికి చేరుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**యాజమాన్యంపై విద్యార్థినుల ఆరోపణలు**

తమ హాస్టల్ బాత్రూమ్‌కు ఉన్న వెంటిలేటర్ల వెనుక భాగాన హాస్టల్ సిబ్బందికి చెందిన గదులు ఉన్నాయని, అక్కడి నుండే కెమెరాలను రహస్యంగా అమర్చి వీడియోలు తీసే అవకాశాలు ఉన్నాయని విద్యార్థినులు ఆరోపించారు. బాత్రూమ్ వెంటిలేటర్ వెనుక నుండి ఓ వ్యక్తి తచ్చాడుతున్నట్లు తాము గమనించామని, దీంతో పాటు వెంటిలేటర్ అద్దాలపై చేతి గుర్తులున్నట్లు సైతం తాము చూశామన్నారు. ఇలాంటి విషయాలపై తాము గతంలోనే యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోగా తమదే తప్పు అంటూ అదో మాదిరి చూస్తున్నారని, భద్రత పూర్తిగా లోపించిందని విద్యార్థినులు యాజమాన్యంపై ధ్వజమెత్తారు.

**పోలీసుల రంగప్రవేశం**

కళాశాల మహిళా హాస్టల్ బాత్రూం గదుల్లో వీడియో చిత్రీకరణలు జరిగాయన్న అంశంపై తెలుసుకొన్న మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ రాజుల నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి, ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థినుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని ప్రాథమిక విచారణ చేపట్టామని, బాత్‌రూం కిటికీల వద్ద ఫింగర్ ప్రింట్‌లు సేకరించి సాంకేతిక ఆధారాలను అన్వేషిస్తున్నామన్నారు. హాస్టల్‌లో పని చేసే సిబ్బందిలో అనుమానితులైన ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొన్నామని చెప్పారు. వారి సెల్‌ఫోన్లలో ఇప్పటి వరకూ ఎలాంటి వీడియోలు ఉన్నట్లు కనిపించలేదని, మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఆరోపణలు నిజమైతేబాధ్యులపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. బాత్రూమ్ వెనుక భాగాన కళాశాలలో పని చేసే సిబ్బంది కోసం కేటాయించిన రెండు గదులు ఉండటం, వీడియోలు తీసే అవకాశాలు ఉండటంతో పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ విషయంలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం మాత్రం స్పష్టంగా కనపడుతోందని వారన్నారు. గురువారం తెల్లవారు జాము 2 గంటల వరకు కొనసాగిన విద్యార్థినులు, విద్యార్థినుల సంఘాల ఆందోళనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. నిందితులపై చర్యలు తీసుకొంటామంటూ ఎసిపి, సిఐ హామీ ఇవ్వటంతో తమ ఆందోళన విరమించారు.

**నివేదిక ఇవ్వాలని మహిళా కమిషన్ ఆదేశాలు**

తీవ్ర సంచలనం సృష్టించిన సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బాలికల అశ్లీల వీడియోల వివాదంపై తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. ఈ ఉదంతంపై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలంటూ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది.

**యాజమాన్యంపై కఠిన చర్యలు : ఎఐవైఎఫ్ డిమాండ్**

విద్యార్థినుల హాస్టల్ గది బాత్రూమ్ వెనుక వెంటిలేటర్ల నుండి స్నానాలు చేస్తున్న దృశ్యాల చిత్రీకరణ ఉదంతంపై పోలీసు వర్గాలు కఠినంగా వ్యవహరించాలంటూ అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లారెడ్డి విద్యాసంస్థల్లో విద్యార్థినీ విద్యార్థినులకు భద్రత పూర్తిగా లోపించిందని, అనేక అక్రమాలకు నిలయంగా మారిన మల్లారెడ్డి విద్యాసంస్థలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసు వర్గాలు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**హాస్టల్ వార్డెన్ అరెస్ట్**

తీవ్ర సంచలనం సృష్టించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన సిఎంఆర్ కాలేజి హాస్టల్ బాత్రూమ్ కిటికీల నుండి విద్యార్థినుల అశ్లీల చిత్రాల చిత్రీకరణ ఆరోపణల నేపథ్యంలో హాస్టల్ వార్డెన్ ప్రీతిరెడ్డిని మేడ్చల్ పోలీసులు అరెస్టు చేసారు. ఇప్పటికే ఆమెను విధుల నుండి తప్పించామంటూ కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నప్పటికి యాజమాన్యం ఆమెను తప్పించే యత్నమే అంటూ విద్యార్థినులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని పోలీసులను కోరారు. మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యాన్ని తప్పు పట్టారు. విద్యార్థినుల హాస్టల్ గది వెనుక సిబ్బంది గదులు ఉండటం సరైంది కాదని, పైనున్న కిటికీ ద్వారా వీడియోలు తీసే ఆస్కారం ఉందని పోలీసు వర్గాలు తమ ప్రాథమిక దర్యాప్తు అనంతరం తెలిపారు.





### దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం పోరాడిన..

# మరపురాని మహానేత ఎబి బర్దన్

శ్రమజీవుల విముక్తి కోసం శ్రమించిన మహానేత

కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు పనిచేసిన దీశాలి

సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని

సిపిఐ ఆధ్వర్యంలో బర్ధన్ 9వ వర్ధంతి



**ప్రజాపక్షం/భద్రాచలం/హైదరాబాద్ :** దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మరపురాని మహానేత ఎబి బర్దన్ అని, ఆయన ఆశయాల సాధనకు నేటి తరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, ఎఐటియుసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎబి బర్దన్ 9వ వర్ధంతిని గురువారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏళ్ల వయస్సులోనే భారతకమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న అటవీహక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఎబి బర్దన్ కృషి ఫలితమే అన్నారు. ఆయన శ్రమజీవుల విముక్తి కోసం నిరంతరం పరితపించారని, నాగపూర్‌లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించారని, నగర పార్టీ, పార్టీ నిర్మాణంలో చురుకైనపాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తనవంతు కృషి చేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, ఆ సమయంలో విద్యుత్ రంగంలో జాతీయస్థాయిలో బలమైన ఎఐటియుసి యూనియన్ నిర్మించడంతో పాటు విద్యుత్‌రంగ ట్రేడ్ యూనియన్‌లు అన్నింటినీ కలిపి జాతీయ స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయస్థాయిలో ముందుకు నడిపించారని తెలిపారు. 16 సంవత్సరాల పాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేష సేవలు అందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో పనిచేశారని, వామ పక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక రాజకీయ చర్చలు సాగించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణకోసం శ్రమ జీవుల విముక్తి కోసం నిరంతరం శ్రమించిన బర్దన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, శ్రీనివాస్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

**మగ్దూంభవన్‌లో:** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, దివంగత ఎబి బర్ధన్‌కు సిపిఐ శ్రేణులు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎబి బర్దన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో బర్ధన్ చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ్మా, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ఓరుగంటి యాదయ్య, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆరుట్ల రాజ్ కుమార్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డిలు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సిపిఐ బలోపేతానికి ఎబి బర్దన్ అసమాన సేవలను అందించారని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవింద్, బోయ శ్రీరాములు, దశరథ్, చెన్నయ్య, నరసింహ, అంజయ్య, కుమార్ తదితరులు ఎబి బర్ధన్‌కు నివాళ్లు అర్పించారు.

# ప్రజా పోరాటాల పార్టీ సిపిఐ

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు

చాడ వెంకట్ రెడ్డి

ఎంసిపిఐ నుండి సిపిఐలో

పలువురి చేరికలు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ప్రజా పోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేది సిపిఐ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమాన్ నగర్, పలువేల్పుల ప్రాంతానికి చెందిన పలువురు ఎంసిపిఐ నుండి సిపిఐలో చేరగా వారికి చాడ వెంకట్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నాయని, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సిపిఐ పునీతమైందని, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, మాలోతు శంకర్, బత్తిని సదానందం, రమేష్ దేవా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు**

సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి జిల్లా సిపిఐ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చాడ, తక్కళ్లపల్లి**

ప్రజాపక్షం తెలుగు దినపత్రిక హనుమకొండ జిల్లా క్యాలెండర్‌ను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం తొలుత వారు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక మరింత ప్రజలకు చేరువై ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం పాత్రికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, మాలోతు శంకర్, కండె నర్సయ్య, బత్తిని సదానందం, ప్రజాపక్షం విలేకరులు ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి పాల్గొన్నారు.



## రోగులకు మెడిసిన్ రెగ్యులర్‌గా అందేలా చూడండి

ఎన్‌సిడిపై మంత్రి

దామోదర రాజనర్సింహ్మా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిపి, షుగర్ వంటి నాన్ కమ్యునికెబుల్ వ్యాధులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసిన ఎన్‌సిడి క్లినిక్‌లకు అనుసంధానం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ఆదేశించారు. ఎన్‌సిడి క్లినిక్‌లలో అందుతున్న వైద్య సేవలపై పేషెంట్లకు అవగాహన కల్పించాలని, గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా పేషెంట్ల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. పేషెంట్లు రెగ్యులర్‌గా మెడిసిన్‌ను వినియోగించేలా ఫాలోఅప్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో హైదరాబాద్, కోఠిలోని టిజిఎంఎస్ఐడిసి కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ్మా గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, టిజిఎంఎస్ఐడిసి ఎండి హేమంత్, డిఎంఇ వాణి, టివివిపి కమిషనర్ అజయ్ కుమార్, డిహెచ్ రవిందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రులలో పరికరాలు, మెడిసిన్, డాక్టర్లు, సిబ్బంది హాజరు, తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. రాష్ట్రంలో చేసిన ఎన్‌సిడి సర్వే వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. 30 ఏళ్లు దాటిన 1.66 కోట్ల మందిని స్క్రీన్ చేయగా, 22.94 లక్షల మందికి బిపి, 11.9 లక్షల మందికి షుగర్ ఉన్నట్టు గుర్తించామని, పేషెంట్లకు అవసరమైన మెడిసిన్లను ఉచితంగా అందజేస్తున్నామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ్మా మాట్లాడుతూ బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక రోగాల బారిన పడిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవనవిధానంలో తీసుకోవాల్సిన మార్పులపై పేషెంట్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్‌లో వచ్చే అనారోగ్య సమస్యలను వారికి వివరించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ పేషెంట్ల జాబితాను రూపొందించాలన్నారు. పేషెంట్లను ఎన్‌సిడి క్లినిక్స్‌లకు అనుసంధానించాలన్నారు. ఎన్‌సిడి క్లినిక్లలో అందే వైద్య సేవల వివరాలను పేషెంట్లకు తెలియజేయాలని సూచించారు. మొబైల్ ద్వారా పేషెంట్లకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్‌గా చికిత్స తీసుకునేలా నిరంతరం ఫాలో అప్ చేయాలని మంత్రి చెప్పారు. ఎన్‌సిడి సర్వేను కొనసాగించాలని, కొత్తగా నమోదైన పేషెంట్ల వివరాలను, ఎప్పటికప్పుడు జాబితాలో అప్‌డేట్ చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

టియుడబ్ల్యుజె మీడియా డైరీ ఆవిష్కరణలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**పజాపక్షం/హైదరాబాద్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్ల్యుజె) "మీడియా డైరీ–2025"ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్.హరీష్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజెయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు కె.సత్యనారాయణ, టియుడబ్ల్యుజె ఉప ప్రధాన కార్యదర్శి కల్యారి రాములు, కార్యదర్శి కె.శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి ఎం.వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్‌కుమార్, బి.గౌస్ మోహియుద్దీన్, కె.అనిల్‌కుమార్, ఎ.రాజేష్, హెచ్‌యుజె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, కార్యదర్శి హమీద్ షౌకత్ హాజరయ్యారు. ఇదిలా ఉండగా, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ అధికారి వి.పి.గౌతమ్, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్.హరీష్‌తో పాటు ఆ శాఖల ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

### జర్నలిస్టుల అక్రిడిటేషన్‌లపై మంత్రి పొంగులేటికి నివేదిక



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ల జారీకి సంబంధించిన నివేదికను సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్.హరీశ్‌తో కలిసి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి గురువారంనాడు సమర్పించారు.

రాష్ట్ర, కేంద్రం, జిల్లా, మండలాలలో పనిచేసే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్లు జారీ చేయడానికి మార్గదర్శకాలను సమీక్షించి, తాజాగా రూపొందించడానికి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన అక్టోబర్ 18న రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఆర్‌టి నెంబర్ 1359 ద్వారా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి డాక్టర్ ఎస్.హరీశ్ మెంబర్ కన్వీనర్‌గా ఉండగా, ఆంధ్ర జ్యోతి మాజీ సంపాదకుడు, సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్, సియాసత్ ఉర్దూ దినపత్రిక న్యూస్ ఎడిటర్, ఎంఎల్‌సి అమెర్ అలీఖాన్, వి6 న్యూస్ ఛానల్ సిఇఒ అంకం రవి, ది హిందూ ఆంగ్ల దినపత్రిక పొలిటికల్ ఎడిటర్ ఆర్.రవికాంత్ రెడ్డి, నవతెలంగాణ దినపత్రిక సీనియర్ ఫోటో జర్నలిస్ట్ నరహరి సభ్యులుగా ఉన్నారు. 2016లో సమాచార, పౌర సంబంధాల శాఖ జారీచేసిన జిఒఎంఎస్ 239 ప్రకారం రూపొందించిన అక్రిడిటేషన్ మార్గదర్శకాలను హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మార్గదర్శకాల రూపకల్పనకు కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ 45 రోజుల్లో ఆరుసార్లు సమావేశమై, తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సమీక్షించింది. సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి కమిటీ నివేదికను కమిటీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ ఎస్.హరీశ్‌లు సమర్పించారు. దీనికి సంబంధించి ప్రక్రియను ప్రారంభించేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కార్యదర్శిని మంత్రి ఆదేశించారు.

## ఐక్య ఉద్యమాలతో కార్మిక హక్కులను కాపాడుకుందాం

ఎఐటియుసి డైరీ ఆవిష్కరణలో

నాయకుల పిలుపు




**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వాలపై వత్తిడి తీసుకువచ్చి కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడుకుందామని పలువురు ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన "ఎఐటియుసి–2025" నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కార్యదర్శి జి.వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పాల్గొన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చివేసి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుండగా, మరొక వైపు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల అమలులో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ కార్మికవర్గానికి అన్యాయం చేస్తున్నదని, ఈ చర్యలను ప్రయత్నాలను కార్మిక సంఘాలన్నీ ఐక్య కార్యాచరణతో తిప్పికొట్టాలని వారు అన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో కనీస వేతనాలు కార్మికులకు పెరగకుండా అప్పటి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని, ప్రస్తుత ప్రభుత్వమైనా ఈ విషయంపై వెంటనే చర్చించి కనీస వేతనాలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డు వేసినప్పటికీ అందులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో పనిచేస్తున్న వివిధ రకాల స్కీమ్‌ల సిబ్బందిని కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, శ్రమ దోపిడీ నుంచి వారికి విముక్తి కల్పించాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేమ్ పావని, ఉజ్జిని రత్నాకర్ రావు, కార్యదర్శి బి.వెంకటేశం, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హసీనా బేగంపాల్గొన్నారు.

## విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో సిఎంఆర్ యాజమాన్య నిర్లక్ష్యం

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి

కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మేడ్చల్ జిల్లాలోని సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల బాలకల హాస్టల్ బాత్ రూంలో విద్యార్థినులను వీడియోలు తీసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సిఎంఆర్ యాజమాన్యంకి డొనేషన్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ విద్యార్థినులకు రక్షణ కల్పించడంపై లేదని, సిఎంఆర్ కళాశాల చైర్మన్ ఎంఎల్ఎ మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కళాశాల గరల్స్ హాస్టల్ బాత్ రూంల కిటికీల నుండి విద్యార్థినులను వీడియో తీస్తున్నారని విద్యార్థినిలు అనేక రోజులుగా చెపుతున్నా కళాశాల యాజమాన్యం పట్టించుకోవడంలేదని, బుధవారం బాత్‌రూం వెంటిలేటర్ బయట నుండి ఎవరో చూస్తున్నారని, కెమెరా తీస్తున్నారని బయటికి వెళ్లి చూడగా వెంటిలేటర్ పైన చేతి వేళ్ళు ఉండడం గమనించిన తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో గురువారం కళాశాల ముందు వందలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధర్నా చేపట్టినా కళాశాల యాజమాన్యం స్పందించలేదని, కనీసం బయటికి కూడా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా కళాశాలలో జరుగుతున్న అక్రమాలు, అధిక ఫీజులపై ప్రశ్నిస్తున్న విద్యార్థినులపై ఈ వీడియోలు చూపిస్తూ బెదిరిస్తున్నారని తెలిపారు.

సిఎంఆర్ కళాశాలపై గత కొన్ని నెలల నుండి అనేక ఫిర్యాదులు ఉన్నాయని ప్రభుత్వ భూముల కబ్జాల ఆరోపణలు, ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు, విద్యార్థులకి వేధింపులు, ఆత్మహత్యలు, హాస్టల్‌లో ఫుడ్ నాణ్యత లేకపోవడంపై ఆరోపణలు వస్తున్నా అధికారులు, యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. కళాశాలలో హాస్టల్‌లో విద్యార్థినిల వీడియోలు తీస్తూ వారిని భయపెట్టాలని చూసిన వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టి విద్యార్థినులను వీడియోలు తీసినవారి దగ్గర నుండి ఆ వీడియోలు డిలీట్ చేయించాలని, విద్యార్థినుల రక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల చైర్మన్ మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## ఎంఎల్‌సి కవిత మా ప్రశ్నలకు జవాబు చెప్పి ధర్నా చేయాలి

టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో బిసిలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను కూడా ఏ ఒక్క సంవత్సరంలో ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు కల్వకుంట కుటుంబం బిసిలపై మొసలికన్నీరు కారుస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్‌సి కవిత ధర్నా చేసే ముందు తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చేపట్టిన చర్యలలో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నందుకు కవిత ధర్నా చేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బిసిలకు ప్రాతినిథ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా చెప్పాలన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా అని కవితపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

బిసిలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే మేలు చేయగలదన్నారు. అధికారం పోయిన తర్వాత బిఆర్ఎస్‌కు బిసిలు గుర్తుకొచ్చారని, స్థానిక ఎన్నికల్లో బిసిలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బిఆర్ఎస్ కాదా అని మహేష్‌కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో మరక అంటించుకున్న ఎంఎల్‌సి కవిత దానిని పోగొట్టుకోవడంతో పాటు బిఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గిందని, దీంతో ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడానికి ఇప్పుడు బిసిల పేరిట కపట నాటకం మొదలుపెట్టారని, అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపట్టారన్నారు.

## వడ్డెరలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

రాష్ట్ర సదస్సులో వక్తల డిమాండ్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సంచార శ్రమ జీవులైన వడ్డెరలను దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ఎస్‌సిలుగా, ఎస్‌టిలుగా పరిగణిస్తున్నట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా వడ్డెర జాతిని గిరిజన తెగల (ఎస్‌టి)లో చేర్చాలని, వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అఖిలభారత వడ్డెర, వోడ్, బోవి, బెల్దార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వడ్డెరల రాష్ట్ర సదస్సు గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారకభవన్‌లో జరిగింది. సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జెరిపాటి జైపాల్, అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి గుంజ రేణుక, రాష్ట్ర అధ్యక్షురాలు మంచపు రమ, యువజన విభాగం జాతీయ అధ్యక్షులు మంజల రమేష్ తదితరులు ప్రసంగించారు. సదస్సులో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజల హనుమయ్య, నాయకులు సాతల గోపాల్, ఇడగోటి నగేష్ (కార్మిక విభాగం), ఇడగోటి పార్వతి (మహిళా విభాగం), బొంత చిరంజీవి, బోదాసు శ్రీనివాస్, రేపన్ గిరిబాబు (యువజనవిభాగం) పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

గాజులరామారం సర్కిల్–26

NIT No.16/DB/EE/GJRM/CIRCLE-26/GHMC/2024-25 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 02.01.2025

**పని పేరు:** తుఫాను నీటి కాలువ నిర్మాణం మరియు మరమ్మత్తులు. **అంచనా విలువ:** రూ.12.10 లక్షలు, **ప్రారంభ తేది:** 03.01.2025న మ.2.00గం.ల నుండి, **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: ప్రారంభ తేది:** 10.01.2025న మ.03.00గం.ల వరకు, ఇఇ **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, జిహెచ్ఎంసి. ఫోన్: 9849906776. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/– ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్–26, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 8573-PP/CL/ADVT/1/2024-25, Date: 02-01-2025



దేవాదాయ ధర్మాదాయ శాఖ

**శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం, ఓదెల గ్రా|| & మం||, జి: పెద్దపల్లి.**

లేఖ నెం. SMSD/2024 టెండర్ కం బహిరంగ వేలముల ప్రకటన తేది: 31.12.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానము యొక్క ఈ దిగువ పేర్కొనబడిన లైసెన్స్ హక్కులు టెండర్ కం బహిరంగ వేలము ద్వారా ఇచ్చుటకు గాను తేది: 10-01-2025 శుక్రవారం రోజున ఉదయం 10-00 గం.ల నుండి దేవాలయ ఆవరణలో కార్యనిర్వాహణాధికారి సమక్షములో నిర్వహించబడును. ఇట్టి విషయమై ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించనైనది.

| క్ర.సం. | లైసెన్స్ హక్కు | ధరావత్తు సొమ్ము | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు | 80,000/- | తేది: 11-01-2025 నుండి తేది:10-01-2026 వరకు |
| 3 | ప్యాలాలు - పుట్నాలు అమ్ముకొను లైసెన్స్ హక్కు | 50,000/- | తేది: 03-03-2025 నుండి తేది: 02-03-2026 వరకు |
| 4 | వంట చెరుకు అమ్ముకొను లైసెన్స్ హక్కు | 1,00,000/- | |
| 5 | తల్లి ఆరాధన లైసెన్స్ హక్కు | 30,000/- | |

టెండరు దరఖాస్తు ఫారం తేది: 01-01-2025 నుండి 10-01-2025 ఉదయం 10:00 గం.ల వరకు రూ.500/- నగదు చెల్లించి దేవస్థానములో పొందవలెను. ధరావత్తు సొమ్ము ఏదేని బ్యాంకు నందు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము, ఓదెల పేరున డి.డి. (డిమాండ్ డ్రాఫ్ట్) రూపంలో లేదా నగదు రూపేణా వేలం పాటకు ముందు చెల్లించవలెను. హెచ్చుపాటాదారుడు పాట ముగిసిన వెంటనే పూర్తి పేమెంట్ చెల్లించవలెను. మిగతా షరతులు టెండర్ కం బహిరంగ వేలముకు ముందు చదివి వినిపించవలెను. ఇతర వివరములకై దేవస్థాన కార్యాలయంలో సంప్రదించగలరు.

DIPR R.O. No. : 8556-PP/CL/ADVT/1/2024-25, Date: 02-01-2025 - కార్యనిర్వాహణాధికారి

## నేడు పెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఎటి) ఆధ్వర్యంలో 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సీనియర్ పెన్షనర్లకు సన్మానం శుక్రవారం జరుగుతుందని, జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. గురువారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే తెలంగాణ జెఎసి సెక్రటరీ ఏలూరి శ్రీనివాస రావు, రాష్ట్ర అధ్యక్షులు అర్వీణి రాజేంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి.నర్సింహారావు, ఖాజానా శాఖ డిడి ఎస్‌విఎస్ నర్సింహారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కస్తాల సత్యనారాయణ, ఖమ్మం ఎస్‌టిఓ మోదుగు యాలాద్రి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు పెదమళ్ల సత్యనారాయణ, రామనాథం, కార్యదర్శులు అల్లిక నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ లక్ష్మీదేవిపల్లి :** లక్ష్మీ దేవిపల్లి మండలం బంగారు చెలకలో సిపిఐ సీనియర్ నాయకులు గోదుమల మల్లయ్య పార్థివదేహానికి పూల మాల వేసి గురువారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ మల్లయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. భవిష్యత్తులో మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీ పతి, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దారా శ్రీనివాస్, జోగా రామయ్య, పారిపర్తి రాజు, కంటెం శేఖర్, వర్మ, రామ స్వామి, దేవరగట్ల రాంబాబు, పుల్లయ్య, నాగయ్య, శర్వాన్, శంకర్, ముత్తయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఏన్కూరు :** టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఓ రమేష్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 డైరీ, క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు క్యాలెండర్లు డైరీలు దిక్సూచిగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ఎన్ఈపి 2020ను రద్దు చేయాలని, నో డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలన్నారు. నూతన మండలాలకు ఎంఈవో పోస్ట్‌లు, జిల్లాలకు డిఈవో పోస్ట్‌లు, రెవిన్యూ డివిజన్‌లకు డిప్యూటీ డిఈవో పోస్టులు మంజూరు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సిఆర్‌పిలకు, కెజిబివి, యుఆర్ఎస్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో, గురుకులాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ టీచర్‌లందరికి మినిమం బేసిక్ పేను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్‌చంద్, ఎం.పుల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారి నర్సింహారావు, సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్‌రావు, బి.హతిరామ్, ఎం.నాగేశ్వరరావు, చంద్రశేఖర్, బి.రవి, గోపాల్, బి.లక్ష్మి, సింధు, సునీల్‌వర్మ, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు గ్యారెంటి పథకాల అమలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం నూతన కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో జరిగిన నూతనసంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్‌రెడ్డి, ట్రైని కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తి గత జీవితంలో కూడా సఫలికృతం కావాలని ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌ను పక్కాగా పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధులను విజయవంతంగా చేస్తూనే వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కాగా నిర్వహించుకోవాలని అందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలి**

ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను ఆయన పరిశీలించి నిర్వాహకులు, డిఆర్డిఓ సన్యాసయ్యతో మాట్లాడారు. క్యాంటిన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉద్యోగుల డిమాండ్ మేరకు మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటిన్‌కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, పదార్థాల రుచిపై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తూ లోటుపాట్లు లేకుండా క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలన్నారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే వారికి రెండవ అంతస్తులో క్యాంటిన్ ఉన్నట్లు తెలిసే విధంగా కార్యాలయ ఆవరణ, బస్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. క్యాంటిన్‌లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చుని తినే విధంగా సూచించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు డిఆర్డీఓ నూరొద్దీన్ తదితరులు ఉన్నారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### రిటైనింగ్ వాల్ నిర్మాణం భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం :** మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్నేరు నదికి ఇరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్, డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బఫర్‌జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది. ఎంత భూసేకరణ చేయాలి. వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలు తెలుసుకున్నారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్‌జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందన్నారు. రికార్డుల ప్రకారం మున్నేరునది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్‌వాల్ నిర్మాణానికి సంబంధిత ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ వెంకటేశ్వరరావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ కళాశాల వీడియో ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలల గర్ల్స్ స్టూడెంట్స్ వీడియోలు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ శివార్లో ఉన్న సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల బాత్రూమ్‌లలో గత 3 నెలల నుండి స్పై కెమెరాలు పెట్టి అశ్లీల వీడియోలు తీస్తున్నారని, కళాశాలలో సౌకర్యాలు, ఫీజులు అక్రమాలు గురించి ప్రశ్నిస్తున్న విద్యార్థినులను అట్టి వీడియోలు బయట పెడతామని బెదిరింపులు బ్లాక్‌మెయిల్ పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ చర్య సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. ఈ చర్యలను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వార్డెన్ ప్రీతిరెడ్డిని, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, జిల్లా నాయకులు రాకేష్ రాజు, ప్రతాప్, నరేష్, గోపి, రోహిత్, నాగరాజు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో ఫుట్‌పాత్ ఎక్కడ?

### డ్రైనేజీలు మూసివేసి రోడ్లపైనే వ్యాపార వస్తువులు పెడుతున్న నిర్వాహకులు

**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీలో రోజురోజుకి వాహనాలు, ప్రజల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో రోడ్ల ప్రక్కన నడిచేందుకు మున్సిపాలిటీలో డ్రైన్‌ను ఏర్పాటు చేసి ప్రక్కన ఫుట్‌పాత్ కోసం ఉపయోగించుకునే విధంగా చేపట్టారు. కాని ఇప్పుడు ఫుట్‌పాత్ అనేది వైరా మున్సిపాలిటీలో కనిపించకుండా వ్యాపార సముదాయాలు నిర్వహణ కోసం ఉదయం నుంచి రాత్రి వరకు డ్రైనేజీలు దాటి రోడ్డుపై వరకు వ్యాపార వస్తువులను ఏర్పాటు చేసి వ్యాపార నిర్వహణ కొనసాగిస్తున్నారు. దీనివలన రోడ్లపై నడిచే బాటసారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఫుట్‌పాత్ చోటు లేకుండా మూసి వేయడంతో రోడ్డు పక్కన నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మీద నడుస్తూ వెళుతుంటే పలుసార్లు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి. ఇలా ప్రమాదాలకు ఫుట్‌పాత్ లేకపోవడమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. అప్పటి కమిషనర్ వెంకటస్వామి, వెంకటపతిరాజు సమయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు వెంబడి డ్రైన్ మూసివేసిన వ్యాపార నిర్వాహకుల షాపులు ముందు డ్రైనేజీలు మొత్తం తీసివేసి వేసిన రేకులను సైతం తీసి రోడ్లు కనబడే విధంగా చేశారు. అలా రోడ్ల ప్రక్కన స్థలాలను మొత్తాన్ని ప్రక్షాళన చేశారు. ఆ క్రమంలోనే డ్రైనేజీ ఇవతల ఉన్న ప్రతి షాపు రేకులను, రోడ్లపై పెట్టిన పైపులను ఇతరత్రా వ్యాపార వస్తువులను మొత్తాన్ని తీయించారు. అలా కొన్ని రోజులు గడిచిన తర్వాత మరల క్రమేనా ఫుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రస్తుతం వైరా మున్సిపాలిటీలో రోడ్డు ప్రక్కన ఖాళీ స్థలం లేకపోవడంతో పలువురు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు వెంబడి డ్రైనేజీలు దాటి వచ్చిన వ్యాపార షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# గుట్టలను నిలువునా తోడేస్తున్నారు...







### ప్రభుత్వాదాయానికి గండి
### మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు శూన్యం

**ప్రజాపక్షం/చర్ల :** మండలంలోని ఇసుక రీచ్‌లకు రహదారులు నిమిత్తం గుట్టలను నిలువునా తోడేస్తున్నారు. ఇసుక మైనింగ్ కాంట్రాక్టర్లు. మండలంలోని మొగళ్లపరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల చింతకుంటలో 34.20 ఎకరాల్లోనూ, మొగళ్లపల్లి పరిధిలోని 30 ఎకరాల్లోనూ సీతమ్మసాగర్ ప్రాజెక్టు డీసెల్టింగ్ పేరిట ఇసుకరీచ్‌లకు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయి. భూమిపుత్ర మహిళా గిరిజన మహిళా గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టర్ మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ మొగళ్లపల్లి పేరిట ఈ అనుమతులున్నాయి. గిరిజన సొసైటీ ద్వారా అనుమతులు పొందిన డీసెల్టింగ్ ఇసుక క్వారీకి రేసింగ్ కాంట్రాక్టర్ల పేరిట కొందరు వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా క్వారీకి రహదారుల నిమిత్తం గ్రావెల్ తవ్వకాలు ప్రారంభించారు. ఇక ప్రైవేటు వ్యక్తి పేరిట పట్టా భూమిలో ఉన్న గ్రావెల్ గుట్టను మైనింగ్ అండ్ జియాలజీ, రెవెన్యూశాఖల వద్ద నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే సంబంధిత డిపార్ట్‌మెంట్ నుండి ఎన్‌ఓసి తీసుకోకుండా గత వారం రోజులుగా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు భారీగానే గండిపడిందని చెప్పొచ్చు. సుమారు 64 ఎకరాల్లో 6,50,595 క్యూబిక్ మీటర్ల ఇసుకును లారీల ద్వారా తోడుకునేందుకు భారీగానే గ్రావెల్ అవసరం ఉంది. మైనింగ్, రెవెన్యూశాఖల అనుమతులు తీసుకున్నట్లయితే సమయం వృధా అవుతుందని భావించిన బినామీ కాంట్రాక్టర్లు మండలంలోని సంబంధిత ఆయా శాఖల అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పించి భారీగానే గ్రావెల్ తోలకాలు సాగిస్తున్నారనే విమర్శలున్నాయి. స్థానిక అవసరాల నిమిత్తం ఒకటి, రెండు ట్రక్కుల గ్రావెల్ తోలుకుంటే తమ విశ్వరూపాన్ని చూపించే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, తగు విచారణ జరిపించి, సంబంధిత వాహనాలను సీజ్ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డివైడర్ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం

**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురు సమీపంలో ఉన్న డివైడర్‌ను పగొలగొట్టారు. ఎందుకు పగులగొట్టారు అనే దానిపై మున్సిపల్ అధికారులు ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింతా వేణును వివరణ అడుగగా డివైడర్ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని మరల పగులగొట్టిన డివైడర్ మరమ్మత్తులు చేపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి కూడా చేశారు. డివైడర్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా పగులగొడితే చట్టపరంగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి కేసులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## 'ఆంధ్రా సిండికేట్' దెబ్బతో వేరుశెనగ రైతు విలవిల

### సెజ్ చెల్లించకుండానే సరిహద్దులు దాటుతున్న శెనగ

**ప్రజాపక్షం/దమ్మపేట :** దమ్మపేట మండలంలో వేరుశనగ పంట రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ లోపించిన కారణంగా ఆంధ్రా ప్రాంత దళారులు ముఠా మండలంలో రాజ్యమేలుతుంది. క్వింటా వేరుశెనగ ధర ఎంతా అనేది వారు నిర్ణయించిందే దళారులే కావటంతో ధర గిట్టుబాటు ధర అందకా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతఏడాదితో పోలిస్తే ప్రస్తుతం మండల పరిధిలో వేరుశెనగ పంట విపరీతంగా పెరగటానికి దీనికి అసలు కారణం ఆంధ్రాకు చెందిన కొందరు పెట్టుబడిదారులు అన్నట్టు తెలుస్తుంది. మండల పరిధిలో అత్యధికంగా సాగుతున్న మొక్కజొన్న రైతులకు అధిక లాభాలు ఆశ చూపి, అధిక వడ్డీలకు పెట్టుబడి పెట్టీ శనగపంట వైపు మళ్లించటం తోపాటు, ఆంధ్రకు చెందిన శనగ పంట రైతులు సైతం ఇక్కడి గిరిజన భూములకు అత్యధిక కౌలు ధర చెల్లిస్తూ ఆశ చూపుతూ రసాయన ముందులను ఇష్టానుసారం వినియోగిస్తూ పంటను పెంచినట్టు తెలుస్తుంది. ఎప్పుడు లేనంతగా మండల పరిధిలో అనధికారిక లెక్కల ప్రకారం సుమారు 10 వేల ఎకరాలలో శనగ పంటను పండించినట్టు తెలుస్తుంది. వేరుశెనగ కు ఒక్కో ఎకరాకు పెట్టుబడి మొత్తంగా సుమారు 90 వేల నుంచి లక్ష రూపాయిల వరకు అవుతుండగా, రైతు సరైన ధర లేక తీవ్రంగా నష్టపోతున్నాడు. ఈ ధరల నియంత్రణ స్థానికంగా తిష్ట వేసి కూర్చొని పంట సేకరిస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు దళారు లు నిర్ణయిస్తూ ఉండటంతో రైతులకు సరైన మద్దతు ధర లభించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర దళారుల ఆగడాలు కొనడంతోనే కాకుండా వేరుశనగ ఇద్దరం నుంచి మందులు కూలీలకు కూడా సైతం వారే పెట్టుబడి అందిస్తూ రైతుల నుంచి పంట దిగుబడి అనంతరం అధిక వడ్డీలతో వెనక్కి లాగుతున్నట్టు తెలుస్తుంది. ఓవైపు క్వింటాకు ధర సుమారు గత ఏడాదితో పోలిస్తే 2000 వరకు తగ్గగా పంట అమాంతం నాలుగు 4 ఎకరా లకు పైగా పెరిగింది. మొత్తంగా చూసుకున్నట్లయితే గత ఏడాది క్వింటాకు ధర 8400 వరకు పాలికగా,ఈ ఏడాది ధర 6500గా వుంది. ఇక్కడ గమనిం చాల్సిందే మిటంటే వేరుశనగ విత్తనం తోపాటు క్రిమిసంహారక మందులు, కూలీలకు సైతం ఆంధ్రకు పెట్టుబడిదారులే ఇస్తూ ఉండటం గమనార్హం. తక్కువ ధరకే పంటను కొన్న దళారులు రాత్రికిరాత్రే ప్రభుత్వానికి సెజ్ కూడా చెల్లించకుండానే పంటను తెలంగాణ నుంచి ఆంధ్రాకు తరలిస్తున్నట్లు సమా చారం. ఈ ఆంధ్రా దళారులకు స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు సహకరి స్తూ ఇక్కడ రైతులను తమ కమీషన్లకు కక్కుర్తిపడి నిండా ముంచుతున్నట్లు తెలుస్తుంది.

# అసంపూర్తిగా గత ఇందిరమ్మ ఇండ్లు

### ఇప్పుడు లబ్ధిదారులుగా చేర్చాలని పేదల వేడుకోలు
### పూర్తి కావస్తున్న ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే

**ప్రజాపక్షం/ఖమ్మం :** అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను వారి సొంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు ఇచ్చి ఇండ్లు ప్రారంభం అయిన తర్వాత దశల వారీగా బిల్లులు చెల్లించింది. 2014 సం.నాటికి రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. తొలుత పూర్తి నగదు ఇచ్చిన ప్రభుత్వం, ఆ తర్వాత కొంత నగదు, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇసుక అందించారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత సొంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి స్వస్తి చెప్పి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని పథకాన్ని మార్పు చేసింది. డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి ఆశించిన స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం 2006 నుండి 2014 వరకు మూడు దశల్లో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టింది. మొదటి దశలో రూ.25వేలు ఇచ్చిన ప్రభుత్వం రెండవ దశలో ఒక్కొక్క ఇంటికి రూ.50వేలు ప్రకటించింది. మూడవ దశలో ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.1 లక్ష 60 వేలు చొప్పున, ఇతరులకు రూ.70వేలు చొప్పున మంజూరు చేసింది. చాలా మంది లబ్దిదారులు వారుండే పూరిళ్లను తొలగించి ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టారు. మూడవ దశలో ఇండ్లు మంజూరైన వారిలో దాదాపు 70 శాతం మందికి బిల్లులు చెల్లించలేదు. ఇందులో ఎక్కువ మందికి బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో కొందరు అప్పులు చేసి స్లాబ్‌లు వేసుకోగా, స్థోమత లేని మరి కొందరు ఇండ్లను అసంపూర్తిగా వదిలేసి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్వంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూడా ఇందిరమ్మ పేరిట ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రజాపాలనలో భాగంగా ఇందు కోసం గ్రామాల వారీగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రభుత్వం లబ్ధిదారులుగా ఉండి ఇండ్లను పూర్తి చేసుకోలేకపోయిన వారిని గుర్తించి కూడా ప్రస్తుత లబ్ధిదారులుగా చేర్చాలని, ఏఏ దశల్లో ఇల్లు ఆగిపోయాయో అక్కడి నుండి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో ఆ మేరకే బిల్లులు చేయించి నిధులు మంజూరు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మిస్తామని ప్రకటించిన విషయం విధితమే. కానీ దరఖాస్తులు పెద్ద సంఖ్యలో వచ్చాయి. సగటున నియోజవర్గానికి పదిహేను వేల నుండి ఇరవై వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో నుండి 3500 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం అంత సులువైన పని కాదు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్దరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పట్లో ఈ శాఖలో పని చేసిన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా విధుల్లోనికి తీసుకో వాలని కోరుతున్నారు.

# సాంప్రదాయ గిరిజన మ్యూజియం

### ఆకర్షించేలా ఏర్పాట్లు
### పాతకాలపు ఇండ్లు, వెదురు నివాసాలు
### నోరూరించే గిరిజన వంటకాలు
### బోట్ షికార్, అబ్బురపరిచే కళారూపాలు
### ముక్కోటి నాటికి అందుబాటులోకి









**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన ముఖ ద్వారమైన భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో పూర్తి గ్రామీణ వాతా వరణం ఉట్టి పడేలా సాంప్రదాయ మ్యూజియం సిద్ధమవుతోంది. ఇప్పటికే మట్టిగోడలతో ఇంటిని నిర్మించారు. మరో రెండు, మూడు గిరిజన నివాసాలను అస్సాంకు చెందిన వెదురు బొంగులను తెప్పించి అక్కడి వారిని ఇక్కడికి రప్పించి సిద్ధం చేస్తున్నారు. మరో ప్రక్క పిల్లలకు ఆహ్లాదాన్ని పంచే బోటింగ్, గిరిజన సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, రుచికరమైన గిరిజన వంటకాలను అందుబాటులోకి తేనున్నారు. ఇవన్నీ ముక్కోటి నాటికి సిద్ధం చేసి భద్రాచలం వచ్చే భక్తులను ఆకర్షించే విధంగా తయారుచేస్తున్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి ఒడిలో పర్యాటకులు సేద తీరేలా తీర్చిదిద్దుతున్నారు. ఇందు కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్ కేంద్ర పర్యాటక శాఖ సూచనలు, సలహాలతో నిర్మాణాలు చేయిస్తున్నారు.

**నోరూరించే గిరిజన వంటకాలు..**

ఫాస్ట్ ఫుడ్ కల్చర్‌కు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్న తరుణంలో గిరిజనులు పూర్వకాలం ఆచరిస్తున్న ఆహారపు అలవాట్లు అయిన అంబలి, జావ, గటక, గంజితో పాటు రాగి, మొక్క జొన్న, జొన్న, ఉలవ లడ్డూలు, బిస్కెట్లు, కరకొమ్ముల కూర, పచ్చకూర, బొద్దకూర, చెంచల కూరను వండి అందుబాటులోనికి తేనున్నారు. అంతే కాకుండా నాటు కోడి పులుసు, ఎండుచేపలు, పచ్చి చేపలు, రొయ్యలు, ఎండు చేపల కారం, కర్వే పాకు, కారం, ఉల్వకారం, మునగా కు కారం, బొంగు చికెన్, గుగ్గి ళ్లు, సీజన్ వారిగా దొరికే తునికి, పాల, ఎలగ పండ్లు, ఊసిరి కాయలు, రేగి ప ండ్లు, పరిగి పండ్లు, నక్కెర పండ్లు, సీమ చింత కాయలు, చింత కాయలు అందుబాటులోనికి ఉంచ నున్నారు.





**అందుబాటులో గిరిజన సామాగ్రి...**

ఇప్పటికే ఉన్న గిరిజన మ్యూజియంలో గిరిజనులు ఉపయోగించే అన్ని రకాల ఆటా, వేడుక, వ్యవసాయ వస్తువులు అందుబాటు ఉన్నాయి. కొమ్ము, డోలు, బాణాలు, బరి సెలు, సొరకాయ బుర్రలు, పాత కాలపు నులక, వెదురు మంచాలు, కుర్చీలు, ఎడ్ల బండి, గొమ్ములు, ఉయాల, చెక్కరోలు, రోకలి, ఇసు ర్రాయి, వంట సామాగ్రి, అడవి, వ్యవసాయ పని ముట్లు, చెక్కబొమ్మ లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. వీటితో పాటు నూతన నిర్మిస్తున్న పూర్వకాలపు ఇండ్లు, పాకల తో అంతా ఆకర్షణీయంగా తయా రు చేసి యాత్రికు లను ఆకట్టుకుని ఆహ్లాద పరిచే విధంగా సిద్ధం చేస్తున్నారు. ముక్కోటి వచ్చే భక్తులు గిరిజన మ్యూజియాన్ని తిలకించి ఆనందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



## మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

### వరంగల్ కలెక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ‘హామర్ త్రో’కు సంగీత ఎంపిక



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం సంగీత ఈనెల 5న జార్ఖండ్ లో జరిగిన జాతీయ స్థాయి హమత్ త్రో కు ఎంపిక కాగా కమలాపూర్ సిఐ హరికృష్ణ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి అభినందనలు తెలిపారు. కమలాపూర్ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన సంగీతను పలువురు ప్రోత్సహించి ఆమె అభ్యున్నతికి కోసం సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. దీంతో కమలాపూర్ మండలానికే కాకుండా పాఠశాలకు మంచి పేరు లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంగీతను ప్రోత్సహిస్తూ పలు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.

## ప్రజా గొంతుక ‘ప్రజాపక్షం’



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వామపక్ష, ప్రజాతంత్రవాదుల ప్రజల గొంతుకగా ప్రజాపక్షం నిత్యం వార్తలు రాస్తూ ప్రజల పక్షాన పనిచేస్తుందని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ప్రజాపక్షం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాజ్ కుమార్ ఆవిష్కరించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం కార్మిక కర్షక, ప్రజా సమస్యలపై నిత్యం వార్తలు రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపక్షం కృషి చేస్తుందని అన్నారు. ప్రజాపక్షం యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు. ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చెరుకు సుధాకర్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ లు గురుజేపల్లి సుధాకర్ రెడ్డి ఎండి ఆసిఫ్ పాషా, సిపిఐ జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, క్యాథరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెరుమాండ్ల సాంబమూర్తి



**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట ఫాతిమా నగర్ కు చెందిన పెరుమాండ్ల సాంబమూర్తి బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అయిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నియామక ఉత్తర్వులను సాంబమూర్తికి అందించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమాండ్ల సాంబమూర్తి సేవలందించారని తెలిపారు.అంతకుముందు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లా బిసిటియు అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్ గౌడ్‌కు, బిసిటియు నేతలైన తాళ్లపల్లి సురేష్, సుంకరి శ్రీనివాస్ రావు, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## డ్రగ్స్‌తో జీవితం అంధకారమే



**ప్రజాపక్షం/వెంకటాపూర్ రామప్ప:** మండల కేంద్రంలోని తాళ్లపాడ్ సెంటర్లో పలు దుకాణాల్లో రాంబో డాగ్ స్క్వాడ్ బృందంతో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకై తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలన్నారు. గంజాయి సాగు వినియోగం రవాణాకు పాల్పపడితే తీవ్రమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. గంజాయి , డ్రగ్స్ వలన వ్యక్తిగతంగా తమకు, సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని సూచించారు.

## ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

**ప్రజాపక్షం/మహబూబాబాద్ప్రతినిధి:** ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు, మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీటీమ్ బృం దాలు అధికారుల పర్యవేక్షణ ఎంతో ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా స్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినీ వి ద్యార్థులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షీ టీంలు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నాయన్నారు. రద్దీప్రాంతాలు, బస్టాండ్, విద్యాసంస్థలు, దేవాలయాలు పరిసర ప్రాంతాల్లో పోలీసులు మఫ్టీలో ఉంటున్నారన్నారు. మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో షీటీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్య కూడళ్ళలో నిఘా ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112తోపాటు 790114 200 9, 9712656935 వాట్సాప్ నెంబర్‌కు సం ప్రదించాలని ఉన్నచోట నుండే పిర్యాదు చేయడానికి క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నా రు. జిల్లా కేంద్రంలో కొన్ని ప్రాంతాల్లో సిని మా థియేటర్ పరిసర ప్రాంతాల్లో ఉండే యువత చెడు అలవాట్లకు, గంజాయి మత్తుకు బానిస అవుతున్నారని, చదువుకోవాల్సిన వయస్సులో మైనర్లు ఈ విధంగా మత్తుపదార్థాలకు బానిసలు కావడం, దొంగతనాలకు అలవాటు పడడటానికి కూడా వెనుకాడడం లేదని ఇటువంటి వాటి గురించి కూడా గ్రా మాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు.

# స్వయం సహాయక సంఘాలకు సహకారం

### పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** స్వయం సహాయక సంఘాలు ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందించడం జరుగుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రోత్సహించడం ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందడం జరుగుతుందని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గం అభివృద్ధిలోభాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం, ప్రతి మండలంలో 350 మంది గుర్తించి వారికి టైలరింగ్ తర్ఫీదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ వియ్ హబ్ (ఉమన్ ఇంటర్ పెన్యూర్) హబ్ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీయ, విదేశీ మార్కెట్లో నిక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ఇదే దిశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్‌డిఏ మెప్మా, పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించడం విక్రయించే విధంగా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు.ఉయ్ హబ్ సీఈఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి, డి.ఆర్.ఓ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ నారాయణ, హనుమకొండ డి.ఆర్.డి.ఓ శ్రీను, వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ‘రేట్ల’ పెంపు జిఒ ఎప్పుడిస్తారు?




### ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ఏనుమాముల సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల పెంపుకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని వరంగల్ జిల్లా ఏనుమాముల కేంద్రంలో సివిల్ సప్లై గోదాం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను గురువారం తెలంగాణ సివిల్ సప్లయ్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి గత ఏడాది అక్టోబర్ 04వ తేదిన చర్చలు జరిపి ఒప్పందం చేయడం జరిగిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి హమాలీ రేట్లు పెంచి, ఇతర సమస్యలుపరిష్కారం చేస్తామన్నారు. కానీ ఈ సంవత్సరమే దాదాపుగా 12 నెలల తర్వాత కూడా పెంచిన హమాలిరేట్లకు సంబంధించిన జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, దానికి నిరసనగా సమ్మెకు వెళ్లడం జరుగుతుందన్నారు. సివిల్ సప్లయి డిపార్ట్‌మెంట్ కమిషనర్ తగిన ఆదేశాలు ఇచ్చి జీవో విడుదల చేసి బకాయి హమాలీ రేట్లు చెల్లించాలని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే యూనిఫామ్, స్వీట్, బోనస్, బట్టల కుట్టు కూలి, మహిళలకు యూనిఫాం, బకాయిలు చెల్లించాలని ఇప్పటికే పలుమార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కూడా సమస్యలను పరిష్కరించకుండా దాటవేసే ధోరణి నీ అవలంబిస్తున్నందున తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ సమ్మెను కొనసాగుతుందన్నారు. సతీష్, ఏఐటియూసి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ, దేవర బేనా రాంబాబు, గంద్రకోట చంద్రమౌళి, కంచె రవి, పోశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీ రేట్ల జిఒ కోసం ఆర్‌డిఒకు వినతి




### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పెం చిన సివిల్ సప్లయిస్ హమాలీల కూలి రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముం దు సివిల్ సప్లయి హమాలి యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఆర్డిఓ కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ సివిల్ సప్లయి కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో హామాలి కార్మికులకు పెంచిన కూలి రేట్ల ఒప్పందం అమలు చేసే జీవోను ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చే స్తూ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవరిస్తూ ప్ర భుత్వం జీవోను విడుదల చేయడం లేదన్నారు. డిసెంబర్ 18, 2024 రోజున కమిషనర్ ను కలిసి ఒకటో తారీకు లోపు జివో విడుదల చేయకుంటే సమ్మె చేస్తామని కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చిన స్పందించలేదన్నారు. దీంతో కార్మికులు సమ్మె చేసే పరిస్థితికి వచ్చిందన్నారు. పెంచిన జీవోను వెంటనే విడుదల చేయాలని లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమార్ స్వామి, సివిల్ సప్లయస్ హమాలి నర్సంపేట గోదాం కార్మికులు కొత్తగట్టు నర్సింగం, బక్కెర కిషోర్, మిట్టపల్లి మహేందర్, మాట్ల రవి, కుమారస్వామి, ముద్రబోయిన మహేందర్, మల్ల య్య పాల్గొన్నారు.

## తండాల విలీనంతో గిరిజనుల రాజ్యాధికారాన్ని అడ్డుకుంటున్నారు...

### సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** గిరిజనుల అస్తిత్వం స్వయం పాలన తండాల ద్వారానే సాధ్యమని, తండాల విలీనంతో గిరిజనుల రాజ్యాధికారాన్ని అడ్డుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్, సేవాలాల్ సేన హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎంఎల్‌ఏ వైఖరికి నిరసనగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పత్తి నాయక్ తండ గిరిజనులు ధర్నా నిర్వహించారు.వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించారు. వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండలో 2వేల మంది గ్రామస్తులతో నూతన గ్రామపంచాయతీగా ఆవిర్భవించింది. గత నెల31వ తేదీ గ్రామసభ పేరుతో పత్తి నాయక్ తండాను స్థానిక ఎంఎల్‌ఏ తన సొంత గ్రామమైన అమీనాబాద్ గ్రామపంచాయతీలో విలీనం చేసేందుకు, పోలీసులు, కాంగ్రెస్ పార్టీ, స్థానికేతర నాయకులతో స్పెషల్ ఆఫీసర్ల ద్వారా సమావేశం ఏర్పాటుచేశారు. మా గ్రామ పంచాయతీ మాకే ఉండాలని, ఈగ్రామ సభను పత్తి నాయక తండా గ్రామస్తులు తిరస్కరించారన్నారు. సేవాలాల్ సేన, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు ఇస్లావత్ వీరేందర్ నాయక్, అఖిల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గనులు వస్తేనే ‘సింగరేణి’కి భవిష్యత్తు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** 2035 వరకు పాత గనులు మూతపడే అవకాశం ఉందని సింగరేణిలో నూతన గనులు రాకుంటే మను గడ ప్రశ్నార్థకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి కొరిమి రాజ్ అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే5,ఇంక్లైన్ గని ఆవరణలో ఏఐటీయూసీ గని ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పాత బావులు 2035 వరకు పనిచేస్తాయని ఆ తర్వాత నూతన గనులు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై యాజమాన్యంతో చర్చించి నూతన గనుల ఏర్పాటుకు కోరడం జరిగిందన్నారు. కార్మికులకు మా సంఘంఇచ్చిన హామీలను యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్లలో మాట్లాడి ఇచ్చిన ప్రతి హామీని పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కోసం ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్ళమని, కార్మికుల సొంత ఇంటి చిరకాల కోరిక నెరవేరుస్తామని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్ లో మాట్లాడి ఆ సమస్య పరిష్కరిస్తామని రాజ్ కుమార్ తెలిపారు. ఎఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఎండి.ఆసిఫ్ పాష, రవికుమార్, వి.మల్లికార్జున్, యు.కుమారస్వామి, ఎన్.నాగేంద్రబాబు, వి.రాజేందర్, జి.తిరుపతి, పి.నారాయణమూర్తి, వి.ఆంజనేయులు, నాయక్, ఐ.ప్రకాష్, కే.తిరుపతిరెడ్డి, భీమ చుక్కన్న, బి.రాయమల్లు, జె.రాజు, పి సమ్మిరెడ్డి, టి.రమేష్, బి.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్, సిసిందర్, వి.రాజు, చందు, రామచందర్, కృష్ణ, కత్తెరసాల తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ‘ప్రజాపక్షమే’



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రజాపక్షం పెద్ద క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి, వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, కాజిపేట్ ట్రాఫిక్ సిఐ నాగబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే హనుమకొండ టౌన్ సిఐ వై. సతీష్ చేతుల మీదుగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌లోనూ ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హనుమకొండ క్రైమ్ రిపోర్టర్ కుక్కల రాజు, వరంగల్ టౌన్ రిపోర్టర్ తాందూర్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రమాదాల తగ్గించడం,అలాగే ట్రాఫిక్ సమస్యలను ట్రై సిటీల్లో తలెత్తకుండా చూడడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజాపక్షం పత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమగ్ర సమాచారం అందించాలని సూచించారు.

## నిత్యం ప్రజల గొంతుక ‘ప్రజాపక్షం’

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి






**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజాపక్షం దినపత్రిక ప్రజల గొంతుక అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, మాజీ ఎంఎల్‌ఎ, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, ఓంసాయి గార్డెన్‌లో డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రజాపక్షం పత్రిక ప్రచురించన 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల పక్షాణ నిలబడే పత్రికలు కొన్నే ఉన్నాయని అందులో ప్రజాపక్షం అగ్రభాగాన ఉంటుందన్నారు. పత్రికలు ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలని వాస్తవాలను మాత్రమే ప్రచురించాలన్నారు. కొన్ని పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తా కథనాలు, వ్యాసాలు ఎంతో సామర్థ్యం, సమగ్రతతో ఉంటాయని అలాంటివి ప్రజలకు విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. ప్రజాపక్షం ప్రజల పత్రికగా మరింతగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్, టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ప్రజాపక్షం ప్రతినిధి పార్నంది వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు కొత్తపల్లి కిరణ్‌కుమార్,ఎండబట్ల భాస్కర్, ఇమ్మడి భాస్కర్, కన్నారపు శివశంకర్ పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరించిన కొమ్మూరి

ప్రజాపక్షం 2025 క్యాలెండన్‌ను మాజీ ఎంఎల్‌ఎ, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. జనగామ పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాపక్షం ప్రజల పత్రిక, ఎంతో పేరున్న పత్రిక అని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ప్రజాపక్షం ఉండాలన్నారు. పత్రికకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గంగం నర్సింహారెడ్డి, ప్రజాపక్షం ప్రతినిధి పార్నంది వెంకటస్వామి, జర్నలిస్టులు కొత్తపల్లి కిరణ్‌కుమార్, ఇమ్మడి భాస్కర్, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి ‘ప్రజాపక్షం’



### కలెక్టర్ రాహుల్‌శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లిప్రతినిధి :** ప్రజాపక్షం 2025 నూత న సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిసే విధంగా పత్రికలు వారధిగా పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా పత్రిక పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర రంగుల క్యాలెండర్ ను తీసుకొచ్చిన యాజమాన్యం సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చెరుకు సుధాకర్, విలేకరులు కాత్రెవుల ఐలయ్య, జల్లారపు ప్రసాద్, బొంగుని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అక్షరం ప్రజల పక్షమే



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతిని ధి:** ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ప్రజాపక్షం దినపత్రిక పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో ప్రజాపక్షం 2025 నూతన సం వత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి పత్రికలు పనిచేయాలని అన్నారు. నిత్యం కార్మిక కర్షక, ప్రజా సమస్యలపై నిత్యం వార్త లు రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపక్షం కృషి చేస్తుందన్నారు. ప్రజాపక్షం ప్రజల్లో మంచి ప్రజాదరణ పొందే విధంగా రాబోయే రోజుల్లో మరిన్ని వార్తలు రాస్తూ ప్రజల మన్ననాలు పొందాలని ఆకాంక్షించారు.టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, ప్రజా పక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చెరుకు సుధాకర్, ప్రజాపక్షం రిపోర్టర్లు కాత్రేవుల ఐలయ్య, జల్లారపు ప్రసాద్ బొంగోని నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, సాంబమూర్తి, మాజీ ఎంపీటీసీల ఫోరం టేరం మండల అధ్యక్షుడు సంగీ రవి, మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ పాల్గొన్నారు.

## పోరాట యోధుడు బర్దన్

సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పోరాట యోధుడు కామ్రేడ్ బర్దన్ ఆశయ సాధనలో ముందుకు సాగాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. గురువారం స్థానిక భాస్కరరావు భవన్‌లో ఎబి బర్దన్ తొమ్మిదవ వర్థంతిని సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్దన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్‌లు బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, బి.కనకయ్య,మార్కపురి సూర్య, టి.రమేష్ కుమార్, ఎంఎ గౌస్, సిరిసిల్ల మల్లేష్, జైపాల్‌రెడ్డి, కల్వల జగన్, రాజేశ్వరరావు, గాంగారపు చంద్రయ్య, లక్ష్మి నారాయణ, రేణుక, భాగ్య, కొత్తూరు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే మన్ననలు

జిల్లా ఎస్‌పి అశోక్‌కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : పోలీస్‌శాఖలో హోంగార్డ్‌గా 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న డి.అంతయ్యను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌పి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజల మన్ననలు వస్తాయన్నారు. అంతయ్య ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన వారి సేవలను మరువమని, ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని ఎస్‌పి తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి భీమ్‌రావు, ఆర్‌ఐలు రామక్రిష్ణ, కిరణ్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రాములుకు ఉత్తమ సేవా పతకం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు ప్రకటించింది. జగిత్యాల జిల్లాలో 8 మంది పోలీసులు ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు. జగిత్యాల డిఎస్‌పి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాములు (హెచ్‌సి 136)కు ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకంతోపాటు రూ.30 వేల నగదు రివార్డుకు ఎంపికయ్యారు. హెడ్ కానిస్టేబుల్ రాములు విధినిర్వహణలో అంఖితభావంతో పనిచేయడం, వృత్తిలో నిబద్ధత, ఉత్తమ ప్రతిభ కనబర్చడం తో రాష్ట్ర ప్రభుత్వం రాములును ఈ పతకానికి ఎంపిక చేశారు. రాములు ఎంపికపై జగిత్యాల జిల్లా ఎస్‌పి అశోక్‌కుమార్, జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, జగిత్యాల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు వేణుగోపాల్, కృష్ణా రెడ్డి, నీలం రవి, రాంనర్సింహారెడ్డిలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలో డిప్యూటీ డిఎంహెచ్ఒ



ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు ఆసుపత్రిలోని వార్డులను , ఫార్మసీ రూములను పరిశీలించారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను ఆరా తీసి పేషెంట్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని, ఇబ్బందులకు గురిచేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని, అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేసి టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలన్నారు. సమయపాలన పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎల్‌హెచ్‌పి డా.విజయ్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, టిబి సూపర్‌వైజర్ దేవేందర్‌రెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ కిరణ్, ఏఎన్ఎం కవిత లున్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



ప్రజాపక్షం/గోదావరిఖని : ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. గురువారం నగర 6వ డివిజన్‌లోని సప్తగిరికాలనీ, ఐబి కాలనీలో చేపట్టనున్న సిసి రోడ్లు, కల్వర్టులు, వరద నీటి కాలువల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాలరాజ్‌కుమార్, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగరపాలక ఎస్ఈ శివానంద్, ఇఇ రామన్, డిఇ హన్మంతునాయక్, ఎఇలు చంద్రమౌళి, మీర్ పాల్గొన్నారు.

**శిక్షణ తరగతులు ప్రారంభం...** సింగరేణి రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో గోదావరిఖని తిలక్‌నగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్, ఎంఎస్ఎంఈ సహకారంతో కంప్యూటర్, డిటిపి శిక్షణ తరగతులను ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, జిఎం డి.లలిత్‌కుమార్‌లు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జిఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, కార్పొరేటర్‌లు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్విని, అధికారులు అంజనేయప్రసాద్, వరప్రసాద్, హన్మంతరావు, కర్ణ, వసంత్‌కుమార్, ఎంఎస్ఎంఈ నిర్వాహకులు ఖాన్, లక్ష్మీ నారాయణ, అనిల్, నాయకులు ముస్తాఫా, ప్రకాష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆరోగ్య మహిళ’తో 45 రకాల వైద్యపరీక్షలు

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ‘ఆరోగ్య మహిళ’ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని ముక్తపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ శిబిరాన్ని కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ‘ఆరోగ్య మహిళ’ కార్యక్రమంతో మహిళలకు 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ వైద్యపరీక్షలు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆ దిశగా గ్రామ సంఘాల సభ్యులు అవగాహన తీసుకురావాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయాలని వైద్య పరీక్ష అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి వైద్య సహాయం అందించాలని తెలిపారు. మహిళ ఆరోగ్యంతోనే కుటుంబం ఆరోగ్యం ఉంటుందన్నారు. ముందస్తు గుర్తింపుతోనే వ్యాధులను నివారించ వచ్చన్నారు. అనంతరం క్యాంపులో జిల్లా కలెక్టర్ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకున్నారు.

### అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ముక్తపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల హాజరు, నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. బోధిస్తున్న సిలబస్ గురించి అంగన్‌వాడీ టీచర్‌ను అడిగారు. సరఫరా అవుతున్న పోషకాహార పదార్థాలు పరిశీలించారు. అంగన్‌వాడీకి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. గృహ సందర్శనలు చేసి అంగన్‌వాడీ సేవల గురించి తల్లిదండ్రులకు, గర్భిణీలు, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపిడిఒ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

## రాజన్నగుడి చెరువు రక్షణకు చర్యలు

ఆర్‌డిఒ రాజేశ్వర్



ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ ఆనుకొని ఉన్న రాజన్న గుడి చెరువు ఎఫ్‌టిఎల్‌ను ఆర్‌డిఒ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, ఇరిగేషన్ డిఇ ప్రశాంత్‌లు గురువారం పరిశీలించారు. కట్టు కాలువ నుండి భగవంతరావు నగర్ మీదుగా జగిత్యాల బస్టాండ్ వరకు గుడి చెరువులో మురికి నీరు చేరకుండా మూడు కోట్ల రూపాయలతో మురికి నీటి మళ్లింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణం చేస్తుండగా భగవంతరావు నగర్ గుడి చెరువును ఆనుకొని ఉన్న పట్టా భూముల నుండి పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులను తమ పట్టా భూముల్లో నుండి వేయవద్దని కోరారు. దీంతో గురువారం ఆర్‌డిఒ రాజేశ్వర్ స్థానికంగా పరిశీలించారు. రాజన్న గుడి చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆదాయం కోసం ప్రజలకు వేధింపులా?

సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ ఆదాయం కోసం ప్రజలను వేధించడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కట్టబెట్టడానికి హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట పజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటస్వామి మాట్లాడారు. జిల్లాలో ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ పడితే అక్కడ ఫోటోలు తీస్తూ హెల్మెట్‌కు వెయ్యి రూపాయల ఫైన్ వేస్తున్నారని, డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దీంతో బారి నుంచి తప్పించుకోవడానికి వాహనదారులు పక్కదారుల వెంట వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆదాయం రాబట్టడానికి వైన్ షాపులు, బార్లకు సమయపాలన పెంచుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది గడిచినా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉన్నాయన్నారు. నేటికీ రైతు రుణమాఫీ సక్రమంగా జరగలేదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు అనేక మంది దరఖాస్తు చేసుకోగా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. కరీంనగర్ పద్మనగర్‌లోని గల కరీంనగర్ డెయిరీ వ్యర్థాలతో ప్రజలు తీవ్రఅనారోగ్యాలకు గురవుతున్నారని, వ్యర్థాలు భూగర్బ జలాల్లో కలిసిపోవడంతో నీరు కలుషితమవుతుందన్నారు. దీంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కలెక్టర్ సంబంధిత అధికారులు డెయిరీని పర్యవేక్షించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో డెయిరీకి టాక్స్ తక్కువగా ఉండేదని, ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో డెయిరీ ఉండగా టాక్స్ ఎంత పెరిగిందో ఎంత చెల్లించారో నగర పాలక సంస్థ బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి బలమున్నచోట పోటీ చేసేందుకు సిద్ధమవుతామన్నారు. సివిల్ సప్లైస్ హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులతో, అధికారులతో భయపెట్టడం సరికాదని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సమ్మయ్య, పైడిపల్లి రాజు, కంది రవీందర్‌రెడ్డి, బోనగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన అసైన్డ్ భూములు పేదలకు..

సిపిఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలో భూ కబ్జాలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి అక్రమ పట్టాదారులపై కేసులు నమోదు చేసి కబ్జాకు గురైన అసైన్డ్ భూములు భూమిలేని పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ సిపిఐ కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు అక్రమ పట్టాలు చేసుకున్న వ్యవహారంపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. కబ్జాలు చేసిన ప్రభుత్వ భూములను కబ్జాదారులు ప్రభుత్వానికి అప్పగిస్తున్న నేపథ్యంలో కొంతమంది ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కబ్జా చేసిన భూమిని తిరిగి అప్పగించడం చూస్తుంటే రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఏమాత్రం అన్యాక్రాంతం అయ్యాయో తెలుస్తుందన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పగించేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారంటే ఈ వ్యవహారం ఎంతవరకు పోయిందో తేట తెల్లమవుతుందన్నారు. జిల్లాలో అక్రమ భూకబ్జాదారుల అరెస్టుల పర్వం కొనసాగుతుంటే కొంతమంది భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని అప్పగిస్తున్న నేపథ్యంలో ఈవ్యవహారంలో కీలకపాత్ర పోషించే తహసీల్దార్‌లపై విచారణ జరిపించినట్లయితే అనేక విషయాలు బయటకు వస్తాయన్నారు. గత పది సంవత్సరాలుగా కోట్లాది రూపాయల రైతుబంధు దండుకున్నవారి నుండి రికవరీ చేయాలని, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటూ స్థానికంగా ఉన్న అర్హులైన నిరుపేదలకు ఆ భూములు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, నాయకులు సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి, అజ్జ వేణు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి

ప్రజాపక్షం/వేములవాడ: సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి 24 రోజులుగా సమ్మె చేయడం జరుగుతుందని, తమ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## మానవ తప్పిదాలతోనే సైబర్ నేరాలు

సిద్దిపేట వన్‌టౌన్ సిఐ వాసుదేవరావు

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : మానవ తప్పిదాలతోనే సైబర్ నేరాలు జరుగుతున్నాయని సిద్దిపేట వన్‌టౌన్ సిఐ వాసుదేవరావు అన్నారు. గురువారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలబారిన పడితే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలన్నారు. చిన్నచిన్న తగాదాలు, చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడితే కుటుంబ సభ్యులకు తీరని దుంఖః మిగులుస్తున్నారన్నారు. ఏవైన సమస్యలుంటే చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు సైతం మానవతప్పిదాల వల్లనే అధికంగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లినప్పుడు తప్పకుండ హెల్మెట్ ధరించాలన్నారు. మహిళల చట్టాల గురించి వివరించారు. రోడ్లపై వెళ్లినప్పుడు మహిళలను వేధించిన, వెంబడించిన అవహేళన చేసేలా మాట్లాడినా 100 నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్, సిద్దిపేట షి టీం బృందం కిషన్, మమత, ప్రవీణ్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



# ‘రోళ్ల వాగు’ సామర్థ్యం పెంచడంపై దృష్టి



ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ప్రజాపక్ష/బీర్‌పూర్ : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టును గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రోళ్ల వాగు ప్రాజెక్టు గతంలో 0.25 నిల్వ సామర్థ్యం కలిగి ఉండేదని, ఆధునీకరణ ఆలోచన తెర మీదికి రావడంతో 1 టిఎంసి నిల్వ పెంచారు. పెంచితే ఇంక వాటర్ రెగ్యులేట్ అవుతుందనే భావంతోనే ఆలోచన చేశారు. కానీ 0.25 టిఎంసి నుండి పెరుగుదల చేయాలని ఆలోచించినప్పుడు అదనంగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి అనుమతి పొందడానికి ప్రతిపాదన చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడేంతవరకు కూడా 0.25 నుండి 1టిఎంసి నిలువ సామర్థ్యం పెంచడంతోనే అదనపు సంబంధించిన సేకరణ ప్రతిపాదన రూపొందించలేదన్నారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గోదావరి లిప్టు మీద ఆధారపడి సుమారు 15 వేల ఎకరాలు పైగా ఆయకట్టు సాగు చేయడం జరుగుతుందని కొన్ని అనుకోని పరిస్థితుల కారణంగా గోదావరిలో నీరు లేకపోవడంతో సాగుకు ఇబ్బంది కలుగుతుందని, ఈ విషయాన్ని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకుల్లి 1టిఎంసి నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల సందర్శన

బీర్‌పూర్ మండలంలోని చిన్న కోల్వాయి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు అన్నిరకాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమాల్లో మాజీఎంపిపి మసర్తి రమేష్, సింగిల్‌విండో చైర్మన్ పోలుసాని నవీన్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చెరుపూరి సుభాష్, నాయకులు రంగు లక్ష్మణ్, వేముల రాజు, జిల్లా పెల్లి రవి, చంచు అభిలాష్, కోరుట్ల శ్రీనివాస్ బొల్లారం పోషయ్య, చీపిరిశెట్టి రాజేష్, సంఘ నర్సింహులు, కుంట సుధాకర్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను కోరారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీల పని తీరుపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాపై కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్యలు రావద్దని అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పనితీరు పరిశీలనకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు. నర్సరీలలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న విద్యుత్, తాగు నీటి సమస్యల వివరాలను వచ్చే శనివారం నాటికి జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని కలెక్టర్ ఎంపిడిఒలకు సూచించారు. జాతీయ ఉపాధి హామీ క్రింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ప్రతి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పోలింగ్‌కు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, అవసరమైన సిబ్బంది మొదలగు వివరాలను సరిచూసుకోవాలన్నారు. ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు దారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్‌లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్‌పి సిఇఒ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### హాస్టల్ పిల్లల కోసం దుప్పట్లు అందజేత

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే దుప్పట్లను హాస్టల్స్‌లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్, మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి, అనిల్ రెడ్డి, రమేష్ ,వేణుమాధవ్, షబ్బీర్ పాష, ఆరిఫ్ పాషా, ఫయాజ్ అలీ, కిరణ్, గోవర్ధన్, ఉమేష్, శేషయ్య సూరి, భాస్కర్ పాల్గొన్నారు.

### సర్వే పటిష్టంగా జరిగేందుకు చర్యలు

పరిపాలనలో భాగంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహించే భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖకు ఆధునిక పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు త్వరితగతిని అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, డిఐ గణపతి, తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోకస్

# వ్యవసాయం





## సైడ్ బిజినెస్‌గా 'పుట్టగొడుగులు'

వ్యవసాయదారులకేగాక, వ్యవసాయేతర పనులు చేసే వారు కూడా అదనపు ఆదాయం కోసం సైడ్ బిజినెస్‌గా పుట్టగొడుగుల పెంపకాన్ని చేపట్టవచ్చు. ఎన్నో పోషక విలువలు కలిగి, కొవ్వు, పిండి పదార్థం తక్కువగా ఉండడం వీటి ప్రత్యేకత. మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. పెరుగుదలకు అవసరమైన లైసిన్ అమైనో ఆమ్లం వీటిలో అధిక మొతాదులో ఉంటుంది. అందుకే, ఇటీవల కాలంలో పుట్టగొడుగులకు డిమాండ్ పెరిగింది. నగరాలు, పట్టణాల్లో కూడా, రూఫ్ గార్డెన్‌గా వీటిని పెంపకాన్ని మొదలుపెట్టడం లాభదాయకం. దేశంలో వివిధ రకాల పుట్టగొడుగులు సాగు చేస్తున్నారు. వాటిలో ముత్యపుచిప్ప పుట్టగొడుగు, వరి గడ్డి పుట్టగొడుగు, పాల పుట్టగొడుగువంటివి కీలకం. పుట్టగొడుగులు విచ్చుకొని ముత్యపు చిప్ప ఆకారంలో ఉండటం వల్ల వీటికి ఆపేరు వచ్చింది. వీటిలో తెల్ల ముత్యపు చిప్ప, ఎల్లో ముత్యపు చిప్ప, గ్రే, పింక్ రకం ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటిని రైతులు తమ వద్ద లభించే వరిగడ్డితోనే కాక వ్యవసాయ సంబంధమైన ఏ వ్యర్థపదార్థం ఉపయోగించి అయినా సులభంగా పండించవచ్చు. మిగతా రకాలతో పోలిస్తే ఇవి అధిక దిగుబడులను ఇస్తాయి. కాబట్టి తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడికి అధిక లాభాలను సంపాదించే రకంగా ఇవి ప్రాచుర్యాన్ని పొందాయి. వీటిని అధికంగా దక్షిణ భారతదేశంలో సాగు చేస్తారు. దీని సాగు కోసం, వరిగడ్డిని సుమారు 35 సెంటీ మీటర్ల పొడవుతో ముక్కలుగా చేసుకోవాలి. తరువాత మంచి నీటిలో 46 గంటలు నానబెట్టిన తర్వాత నీటిని తీసివేయాలి. ఇలా నానబెట్టిన గడ్డిని గొనె సంచిలో నింపి వేడి నీటిలో ఒక గంట పాటు ఉంచి తరువాత తీసివేసి గడ్డిలో 60 నుంచి 65 శాతం తేమ ఉండేలా ఆరబెట్టాలి. తేమ శాతం తనిఖీ చేయడానికి చేతినిండా గడ్డిని తీసుకోని వెళ్ళ మధ్య ఉంచి పిండినట్లయితే నీరు కారకుండా ఉంటే, తగినంత తేమ శాతం ఉన్నట్లుగా నిర్ధారించుకోవచ్చు. పాలిథీన్ సంచుల్లో ఆరబెట్టిన వరిగడ్డి ముక్కల్ని 5 సెంటీ మీటర్ల మందాన వేసి విత్తనాన్ని అంచుల వెంట కాకుండా మధ్యలో వేయాలి. 1 కేజీ వరిగడ్డికి 50 గ్రాముల స్పాన్ కలిపి మరి గట్టిగా వత్తకుండా సంచులలో నింపి రబ్బరు బ్యాండ్ బిగించాలి. తర్వాత సంచులను స్పాన్ రన్నింగ్ గదిలోకి మార్చాలి. ప్రతి రోజు గదిలో తగినంత తేమ, ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. 34 వారాల్లో బెడ్లపైన తెల్లని శిలింధ్రం దట్టంగా వ్యాపిస్తుంది. ఇలా తయారైన బెడ్లపైన పాలిథీన్ సంచులను శుద్ధి చేసిన బ్లేడుతో కత్తిరించాలి. గదిలో గాలి, వెలుతురు సరఫరా అయ్యేలా చూసుకోవాలి. ఇలా చేసిన తర్వాత 67 రోజులకు మొదటి పంట వస్తుంది. బెడ్లను రోజుకు 2 సార్లు తడిపి తేమ 65 శాతం ఉండేలా చూసుకోవాలి. తర్వాత 15 రోజుల వ్యవధిలో రెండవ మరియు మూడవ పంట వస్తుంది. బెడ్లను ప్రతిరోజు పరిశీలిస్తూ నలుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగు ఉన్న బెడ్లను తీసి దూరంగా గుంటలో వేయాలి. లేకుంటే ఇతర బెడ్లకు వ్యాపించే అవకాశం ఉన్నది. ప్రతి కిలో ఎండు గడ్డి నుండి దాదాపు కిలో పచ్చి పుట్టగొడుగులు వస్తాయి. వీటిని



తాజాగా ఉన్నప్పుడే 24 గంటల్లో మార్కెటింగ్ చేయాలి. ఫ్రిజిలో అయితే 3 రోజుల వరకు నిల్వ ఉంటాయి. అదే ఎల్లో పుట్టగొడుగులు గది ఉష్ణోగ్రత వద్ద 3 రోజులు, ఫ్రిజ్ లో అయితే 10 రోజుల వరకు నిల్వ ఉంటాయి. పాల పుట్టగొడుగుల పెంపకం కూడా దాదాపు ముత్యపుచిప్ప పుట్టగొడుగుల మాదిరిగానే ఉంటుంది. వీటికి 30 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, 80 నుంచి 95 శాం గాలిలో తేమ, తగినంత వెలుతురు అవసరం. మార్చి నుంచి అక్టోబర్ వరకు ఈ రకమైన పుట్టగొడుల పెంపకం అనువైన కాలం. వీటి సాగులో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో 21 నుంచి 24 రోజులు ఇంక్యుబేషన్ కోసం డార్క్ రూమ్ సృష్టించుకోవాలి. 24వ రోజున కేసింగ్ చేసి కాంతి అందే చోట సాగు చేయాలి. పాల పుట్టగొడుగు సాగు కోసం వరిగడ్డిని సేకరించి క్రిమిరహితం చేసుకోవాలి. ఇలా క్రిమిరహితం చేసిన గడ్డిని 50 శాతం తేమశాతం ఉండేలా ఆరబెట్టుకోవాలి. నాణ్యమైన పాల పుట్టగొడుగు స్పాన్‌ను తీసుకొని, సమాన నాలుగు భాగాలుగా చేసుకోవాలి. స్పానింగ్ చేసే ముందు చేతులను క్రిమిరహితం చేసుకోవాలి. ఒక ప్లాస్టిక్ సంచిలో స్పాన్, వరిగడ్డి పొరలుగా వేసుకోవాలి. ఇలా తయారు చేసుకున్న బ్యాగులకు రంధ్రాలు పెట్టి వాటిని డార్క్ రూమ్ లో 21 నుంచి 24 రోజుల వరకు ఉంచాలి. డార్క్ రూమ్‌లో 28 నుంచి 35 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉండాలి. కేసింగ్ ప్రక్రియ 24 వ రోజున పాటించాలి. ఇందుకోసం నల్లమట్టి, కొకోపీట్, వెర్మికాంపోస్ట్, వంటివి వాడవలెను. పి. హెచ్ నిర్వహణ కోసం చాక్ పౌడర్ వంటివి కలపవచ్చు. ఒక సంచిని రెండు భాగాలుగా చేసి దానిమీద కేసింగ్ మట్టిని వేసుకోవాలి. ఇలా కేసింగ్ చేసిన వాటిని కాంతి అందే గదిలో పెట్టుకోవాలి. ఇక్కడ 28 నుంచి 35 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత, 80 నుంచి 85 శాతం తేమఉండాలి. ప్రతిరోజు పైన ఉన్న మట్టిలో తేమశాతం ఉండేలా చూసుకోవాలి. ఒక 10 నుంచి 12 రోజుల తరువాత మొలకలు కనిపిస్తాయి. అనంతరం 18 నుంచి 20 రోజుల్లో పంట అందుతుంది.

### పుట్టగొడుగుల పెంపకములో పాటించవలసిన మెళకువలు

- మంచి రకం విత్తనం (స్పాన్)నే వాడాలి. సాగు చేయు స్థలంలో పూర్తి పరిశుభ్రతను పాటించాలి.
- గదిలో తగినంత ఉష్ణోగ్రత, తేమ వుండేలా జాగ్రత్త వహించాలి.
- వారానికి కనీసం 2 సార్లు గోడలు, నేలపై ఫార్మాలిన్ ద్రావణాన్ని పిచికారి చేయాలి.
- పిచికారి చేసే సమయంలో బెడ్స్ పై నీరు పడకుండా తప్పనిసరిగా ఏదైనా కప్పాలి. క్రాపింగ్ రూములలో తగినంత వెలుతురు, గాలి ప్రసరణ వుండేలా చూడాలి.
- క్రాపింగ్ సమయంలో పుట్టగొడుగులు తీసిన తరువాత మాత్రమే బెడ్స్‌పై నీరు చల్లాలి.
- గదిలోకి ఎలుకలు, కీటకాలు ప్రవేశించకుండా చూడాలి. గది కిటికీలకు జాలి బిగించాలి.
- ఆకుపచ్చని నల్లని మచ్చలు కనిపించిన బెడ్స్ తక్షణం అక్కడి నుండి తొలగించి పారవేయాలి. తద్వారా వ్యాధి వ్యాపిచకుండా నిరోధించవచ్చు.

ఇవి వివిధ మార్గాల్లో సేకరించిన వివరాలు మాత్రమే... నిపుణుల సలహా తీసుకొని పుట్టగొడుగుల సాగును చేపట్టాలి).

## వికేంద్రీకృత నీటి వ్యవస్థలు అవసరం



సాగు, తాగు నీరుకు ఎలాంటి ప్రాధాన్యం ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. మనిషి స్వయకృతమే పలు వైపరీత్యాలకు కారణమవుతున్నది. దాదాపు అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నీటి వనరులది అగ్రస్థానం. కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో అనావృష్టిని చూస్తునే ఉన్నాం. ఇలాంటి విపరీతమైన ధోరణుకల ఆఫ్రికా దేశాలను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఉదాహరణకు ఇథియోపియాలోని సొమాలీ ప్రాంతంలో నీటి అభద్రత విపరీతంగా పెరిగింది. ఫలితంగా వికేద్రీకృత నీటి వ్యవస్థల అవసరం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయా ప్రాంతాలకు అనువైన నీటి వ్యవస్థలవైపు దృష్టి సారించక తప్పని పరిస్థితి ఏర్పంది. కన్సల్టేటివ్ గ్రూప్ ఆఫ్ ఇంటర్నేషనల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (సిజిఐఎఆర్) నివేఇదకను అనుసరించి, వలసలు, సహజ జనాభా పెరుగుదల, పట్టణీకరణ వంటి అనేక కారణాలతో ఒక ప్రాంతంలో వసతుల కొరత ఏర్పడుతుంది. ప్రత్యేకించి నీటికి అధిక డిమాండ్ ఏర్పడుతుంది. ఇథియోపియా–సొమాలియా సరిహద్దుకు సమీపంలో ఉన్న బోకోల్యాయో, మెల్యాడిడా, కోబ్, హిలావేన్, బురామినో అనే ఐదు ప్రాంతాల్లోని శరణార్థుల శిబిరాల వద్ద పరిశోధకులు విస్తృత అధ్యయనాలు జరిపారు. స్థానికుల అవసరాలు తీరడమే అంతంత మాత్రంగా ఉన్న తరుణంలో, శరణార్థులు వచ్చి చేరడం వల్ల మౌలిక సదుపాయాలకు తీవ్రమైన కొరత ఏర్పడింది. నీటి కటకట పెరిగింది. వరుస కరువుల కారణంగా, భారీగా పశునష్టం సంభవించింది. వ్యవసాయానికి నీటి కోసం నదులపై ఆధారపడక తప్పలేదు. కొంత మంది లోతట్టు ప్రాంతాలకు వెళ్లారు. అక్కడ కూడా అకాల వర్షాలు. వరదలతో నష్టపోక తప్పడం లేదు. గత ఏడాది ముంచెత్తిన వరదలు ఇథియోపియాతోపాటు సొమాలియాను కూడా దారుణంగా దెబ్బతీశాయి. మొత్తం మీద ఇక్కడ నీటి వనరులు సమృద్ధిగా లేవు. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. నదుల మళ్లింపు జరగలేదు. దీనితో అతివృష్టి, అనావృష్టి. ఈ పరిస్థితులను పరిశీలించిన తర్వాత నీటి వనరుల వికేంద్రీకరణ లేదా వికేంద్రీకృత నీటి వనరుల ఆవస్యకత గురించి చర్చ మొదలైంది. యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్న తరుణంలో, నీటి వనరులపై జాగ్రత్తలు అవసరమన్న ఆలోచన అందరికీ కలిగింది. సాగు, తాగు నీటి అవసరాలను గుర్తించి, వికేంద్రీకృత నీటి వ్యవస్థల వృద్ధికి ప్రయత్నాలు జరిగాయి. యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ (యుఎన్‌హెచ్‌సిఆర్) గతంలో ఈ ప్రాంత నీటి వ్యవస్థలలో పెట్టుబడి పెట్టినప్పటికీ, క్రమంగా నిధులు తగ్గాయి. స్థానిక, ప్రాంతీయ అధికారులకు పాలనా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ మార్పు ఎంత వరకూ ఫలితాన్ని ఇస్తుందో చూడాలి. అన్ని ప్రాంతాలకూ నీటి వసతి ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసి, వాటిని సమర్థంగా అమలు చేస్తే, కరువు పరిస్థితులు కొంత వరకైనా తగ్గుతాయి. ఇది కేవలం ఇథియోపియా లేదా సోమాలియాకు మాత్రమే పరిమితం కాదు కాబట్టి, ప్రపంచ దేశాలన్నీ ఇక్కడి పరిస్థితులను గమనించి, పాఠాలు నేర్చుకొని, తదుపరి చర్యలకు ఉపక్రమించక తప్పదు.

# పర్యావరణం

### పర్యావరణ పరిరక్షణకు తక్షణం చేపట్టాల్సిన చర్యలు

- అన్ని దేశాలు మూకుమ్మడిగా కర్బన ఉద్గారాల్ని 2050 నాటి కల్లా సున్నా శాతానికి తగ్గించివేయాలి. ముందుగా జి20 దేశాలు ఇందు కు నడుము భిగించాలి. కాలుష్య కారక ఇంధనాలకు బదులుగా, పునరుద్ధరించబడే సహజ సిద్ధ ఇంధనాల్ని, సౌరశక్తిని వినియోగంలోకి తేవాలి.
- ఈ దశాబ్దాంతానికి (2030) హరిత వాయువల్ని విడుదలను గణనీయంగా తగ్గించాలి.
- కొత్తగా థర్మల్ విద్యుత్ కేంద్రాల్ని నిర్మించవద్దు. ఉన్నవాటిని దశల వారిగా మూసివేయాలి.
- కొత్తగా పెట్రోలియం నిక్షేపాల కోసం అన్వేషణ, తవ్వకాలు చేపట్టవద్దు.
- కర్బన్ ఉద్గారాల్ని అన్ని స్థాయిల్లోనూ, మొత్తంగా లేదా క్యుమిలేటివ్‌గా లెక్కించాలి.
- కాలుష్యరహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలి.
- ఇప్పటికే వెలువడిన కార్బన్ డయాక్సైడ్ను వాతావరణం నుంచి తొలగించాలి.
- అత్యధిక శాతం శాశ్వత అడవుల్ని పెంచాలి.
- శిలజ ఇంధనాల వినియోగం ఆపివేయాలి.
- అడవుల నరికివేతను ప్రపంచవ్యాపితంగా నిషేధించి, పోగొట్టుకున్న అడవిని తిరిగి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి.
- పట్టణీకరణను నియంత్రించాలి.
- అంటే భూగోళాన్ని 19వ శతాబ్దిస్థాయి నాటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందించాలి.

### కాలుష్యం ఉచ్చులో 'హిండన్'



ఒకప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని పలు కీలక ప్రాంతాల్లో వ్యవసాయానికి, మత్స్య సంపదకు ఎంతగానో ఉపయోగపడిన హిండన్ నది నేడు కాలుష్యమయమైంది. శుద్ధి చేయని వ్యర్థాల కాలువగా మారింది. ఈ పరిణామం పర్యావరణ క్షీణతకు ప్రతీక. ఈ కాలుష్యం పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని పారిశ్రామిక బెల్ట్‌లో ఉన్న సమాజాలను ప్రమాదంలోకి నెడుతున్నది. హిండన్ నది ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్పూర్ జిల్లాలోని దిగువ శివాలిక్ శ్రేణుల నుండి ఉద్భవించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని పారిశ్రామిక ప్రాంతం మీదగా సుమారు 400 కిలోమీటర్లు ప్రవహించి, నోయిడాలోని యమునా నదిలో కలుస్తుంది. ఈ నదికి కాళి (పశ్చిమ), కృష్ణా ఉపనదులుగా హరాయి. కాగా, మితిమీరిన పారిశ్రామికీకరణ, అదుపులేని పట్టణీకరణ హిండన్ నది పర్యావరణ సమతుల్యతను నాశనం చేశాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) 2015లోనే హిండన్‌ను 'మృత నది'గా ప్రకటించింది. విపరీతమైన కాలుష్య స్థాయిలు ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. పర్యావరణ క్షీణతకు దారితీసే మితిమీరిన కాలుష్యంతో కూడిన నదులను 'డెడ్ రివర్'గా పేర్కొంటారు. హిండన్ పరిరక్షణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వంగానీ, ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కారుగానీ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న కాలుష్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటికైనా నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజాహితమే ప్రధాన లక్ష్యం కావాలి

### ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంఎల్ఎ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాచలం:** ప్రజాహితమే ప్రధాన లక్ష్యంగా పత్రికలు పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో 2025 సం.ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ముందుండాలని, ప్రజలకు మేలు జరిగేందుకు నిర్భ యంగా నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. ప్రజాపక్షం దినపత్రిక ప్రగతిశీల భావా జాలంతో ప్రజలగొంతుకై పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పందా సత్యానంద్, కొత్త గూడెం టౌన్, లక్ష్మీ దేవిపల్లి, పాల్వంచ రిపోర్టర్లు రమేష్,చంద్రగిరి ప్రసాద్, తదితరులున్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం కావాలి

### 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం దినపత్రిక ప్రజాసమస్యల పరిష్కారానికి మార్గం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. 2025 సం. ప్రజాపక్షం దినపత్రిక క్యాలెండర్‌ను గురు వా రం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. పత్రికలు ప్రజా సమస్యలను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా కథనాలు రాస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు దొరికే విధంగా ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రగతిశీల భావాలతో ముందుకు సాగుతున్న ప్రజాపక్షం దినపత్రిక మరింత నూతన ఒరవడితో ప్రజా సమస్యల పరిష్కారానికి వారధి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పందా సత్యానంద్, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ నాయుడు,మహేష్, కొండబాబు, పాటు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి సివిల్ సప్లై గోదాంలో పని చేస్తున్న హమాలీ కార్మికులు బుధవారం సమ్మె బాట పట్టారు. 2024 అక్టోబర్ నెలలో అధికారులతో జరిగిన చర్చల్లో హమాలీ రేట్లు పెంచడానికి అంగీకారం కుదిరినా 3 నెలలుగా పెంచిన రేట్లు చెల్లించడం లేదని హమాలీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ పెద్దపల్లి అధ్యక్ష, కార్యదర్శులు కడారి తిరుపతి, కడారి నరేష్ తెలిపారు. పెంచిన రేట్లను చెల్లించాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సమ్మె నోటీసు అందజేసి ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం పెంచిన హమాలీ రేట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదాం ముందు గురువారం భైఠాయించి నిరసన దీక్ష చేశారు. దీక్షను ఎఐటియుసి నాయకులు కడారి సునీల్, పూసాల రమేష్ ప్రారంభించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్‌ఉపాధ్యక్షుడు బూత్కూరి పోషమల్లు, నాయకులు ధర్ని సతీష్, బెల్లపు శ్రీనివాస్, పెసరి లింగయ్య, నర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు 'ఎ.బి.బర్ధన్'



ఖమ్మంలో ..



హనుమకొండలో.



మంచిర్యాలలో..



ఖమ్మంలో ..

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పేదల అభ్యున్నతి కోసం పని చేసిన బర్ధన్ నిబిబద్ధత గల కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు యువజన విద్యార్థి ఉద్యమం నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్య దర్శి వరకు అంచెలంచలుగా ఎదిగి బర్ధన్ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మ హోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ కమ్యూ నిస్టు ఎబి బర్ధన్ సీనియర్ కమ్యూనిస్టు ఎబి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతురావు మాట్లాడుతు నిరంతరం శ్రమ జీవిగా పేరొందిన బర్ధన్ ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శాసన సభ్య డిగా పనిచేశారని ఆయన తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా పలు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీని విస్తృత పర్చడానికి బర్ధన్ తీవ్రంగా కృషిచేశారని హేమం తురావు తెలిపారు. వామపక్ష శక్తుల ఐక్యత ప్రజాపోరాటాలే బర్ధన్‌కు సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఎస్‌కె జాని మియా, కొండపర్తి గోవింద రావు, జిల్లా కార్యవర్గ సబ్యులు పోటు కళావతి, పోటు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

### కమ్యూనిస్టు సైద్ధాంతిక తత్వవేత్త బర్ధన్

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెణ శంకర్

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** కమ్యూనిస్టు సైద్ధాంతిక తత్వవేత్త ఎబి బర్ధన్ అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెణ శంకర్ అన్నారు. శుక్రకవారం ఎబి.బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజా సం ఘాల శ్రేణులు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎబి.బర్ధన్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలనుఅనుసరించి ప్రజలతో, కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. బర్ధన్ విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీఖాన్, జోగుల మల్లయ్య, కారుకురి నగేష్, మిట్టపల్లి శ్రీనివాస్, లింగం రవి, మిట్టపల్లి పౌలు దేవి పోచన్న, కుంచాల శంకరయ్య, మొగిలి లక్ష్మణ్, కొడి వేంకటేశం, పూజారి రామన్న, మండ యాదగిరి, నర్స య్య, సారయ్య, రాయమల్లు,జోసేఫ్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** దేశంలోనే ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ ఎ.బి. బర్ధన్ జీవితం ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం హనుమ కొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమర జీవి కామ్రేడ్ ఎబి బర్ధన్ 9వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ జాతీయ కార్యదర్శి ఎ.బి.బర్ధన్ కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి ప్రజలతో, కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మా జీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి,బత్తిని సదానందం, వేల్పు ల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, జక్కురాజు గౌడ్, గుంటిరాజేందర్,బరిగలకుడి స్వామి పాల్గొన్నారు.



కరీంనగర్‌లో..

### కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి జీవితాన్ని ధారబోసిన బర్ధన్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసమే తన జీవితాన్నంతా ధారబోసిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి ఎ.బి.బర్ధన్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కొనియాడారు. సిపిఐ జా తీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ 9వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బర్ధన్ చిత్రపటానికి వెంకటస్వామి పూలమాల వేసి నివాళుల ర్పించారు. వెంకటస్వామి మాట్లాడుతూ ఎబి బర్ధన్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిజం వైపు ఆకర్షింపబడ్డారని, ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ క మ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి దేశవ్యాప్తంగా అనేక కార్మిక సం ఘాల ఏర్పాటులో కీలక భూమిక పోషించారని, ఎన్నో కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి దేశంలో కార్మికవర్గ పక్షపాతిగా పేరు ప్రఖ్యాతలు గడించారన్నా రు. ఆయన ఆశయాలను, లక్ష్యాలను నేటితరం కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సి ల్ సభ్యులు కొయ్య ద సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సమ్మయ్య, పైడిపల్లి రాజు, బూడిద సదాశివ, కంది రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బర్ధన్ ఆశయాలను కొనసాగిద్దాం

### నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి



నల్లగొండలో..

**ప్రజాపక్షం/నల్లగొండ:** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి వర్ధన్ ఆశయాలకు ముందుకు తీసుకుపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. గురువారం ఎబి. బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కా ర్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సత్యం మాట్లాడుతూ కార్మికవర్గం రైతాంగం అనేక ఉద్యమాలకు నాయక త్వం వహించి దేశవ్యాప్తంగా పీడిత ప్రజల పక్షంగా నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించిన యోధుడని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ఎల్ శ్రావణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, ఎఐఎస్ఎఫ్ నాయకుడు బి.వెంకటేష్, ఎఐటియుసి నాయకుడు వెంకన్న, లెనిన్, అంకులయ్య పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఉద్యమిద్దాం

### మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, సిపిఐ జిల్లాకార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఎఐటియుసి జిల్లా కార్యద ర్శి సమ్మయ్యలు హాజరై ప్రసంగించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణం మెతక వైఖరి వహిస్తుందని వెంటనే పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుపేద కార్మికులకు పనిముట్లతో సహాయ సహకారాలు అందించి లోన్లు వెంటనే కల్పించాలని, భవన నిర్మాణ బోర్డులో యూనియన్ సభ్యులిద్దరినీ తీసుకోవాలని, అర్హులైన వారందరికీ డబు ల్ బెడ్‌రూం ఇండ్లు,పథకాలు అమలు చేయాలన్నారు. కరీంనగర్ జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల గ్రామ, మ ండల, మహాసభలు నిర్వహించుకుని జిల్లా స్థాయి మహాసభ ను పెద్ద



ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, కోశాధికారి ఎండి.రజాక్, కార్యవర్గ సభ్యులు బాలయ్య, కన్నం చంద్రయ్య, సదానందం, పూదరి ఒదయ్య,కమల్ పాషా, తదితరులున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రకళ, కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలంకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల ఫీజుల దోపిడిని అరికగట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. టెస్టులు, మాత్రల పేరుతో ప్రజలను ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. డయగ్నొస్టిక్ సెంటర్లు, మెడికల్ షాపులపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, సంతోషిమాత, జయమ్మ, జాన్ సుందర్, గులాం హుస్సేన్, రమేష్, రాములు, పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** జిల్లా ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ షాంతులతో ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ అభివృద్ధిని వేగవంతంగా జరిగేలా పని చేయాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్‌డిఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్ నాయక్, డిఎంహెచ్ఓ కోటాచలం, ఆర్‌డిఓలు వేణుమాధవరావు, శ్రీనివాసు, కలెక్టర్ ఏఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు వెంకటయ్య, లత, జానిమీయ, దున్న శ్యామ్‌లు ఉన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం 400 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్‌టిసి ఆర్‌ఎం జానిరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు సూర్యాపేట నుండి హైద్రాబాద్, హైద్రాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ పట్టణాలకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత వరకు అన్ని గ్రామాలకు బస్సులు నడిపేలా కృషి చేస్తామన్నారు. ప్రయాణికులు ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకొని సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్, సిఐ సైదులు, ఎఈ కిరణ్, ఎల్‌బి ప్రభాకర్, ఆర్‌వి సింగ్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు యూసుఫ్ పాల్గొన్నారు.


## యువకుడిని విచక్షణారహితంగా చితకబాదిన ఇద్దరు కానిస్టేబుళ్లు, ఎస్ఐలు



**ప్రజాపక్షం/నూతనకల్:** యువకుడిని ఇద్దరు కానిస్టేబుల్‌లు, ఎస్ఐ విచక్షణరహితంగా చితకబాదిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. అకారణంగా తనను కొట్టారని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రానికి చెందిన కాటూరి రాముడు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బాధితుడు రాము, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి తమ ఇంటి ముందు వీధిలో నిలబడ్డానని అటుగా గస్తికి వచ్చిన ఇద్దరు కానిస్టేబుల్‌లు వీధిలో ఎందుకు నిలబడ్డావని చెప్పడంతో మా ఇంటి ముందునే ఉన్నాయని సమాదానం చెప్పానని తెలిపారు. దీంతో మాకే ఎదురు చెప్తావా అని ఆగ్రహానికి గురైన పోలీసులు రామును పోలీస్ జీపులో స్టేషన్‌కు తీసుకవచ్చి చికబాదినట్లు తెలిపారు. రామును అకారణంగా కొట్టిన ఇద్దరు కానిస్టేబుల్, ఎస్ఐను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## యువకుల చేనేత కళా ప్రతిభకు కేంద్రం రుణాలతో ప్రోత్సాహం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భారతదేశంలోని భూదాన్ పోచంపల్లి చేనేత ఇక్కత్ పరిశ్రమ కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్ సాయిని భాస్కర్, భరత్ యువకుల లాంటి చేనేత కళా ప్రతిభకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం స్కీముల ద్వారా రుణాలను మంజూరు చేసి ప్రోత్సహిస్తుందని కేంద్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆయన ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రిత్వ శాఖ అధికారిక కార్యక్రమంలో భాగంగా ఆయన చేనేత పరిశ్రమను చేనేత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు యువ కళాకారుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఆత్మ నిర్భర్భార్ భారత్ సాధించే లక్ష్యంతో పట్టణ కేంద్రంలోని కళా పునర్వి యూనిట్లు గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేనేత వస్త్రాలు తయారయ్యే మొత్తం ప్రాసెస్ ను దారం వడికే పద్ధతి నుంచి మొదలకొని చీర తయారయ్యే వరకు ఉన్న యూనిట్లను పరిశీలించారు. జోనల్ డిప్యూటీ సీఈవో మదన్ కుమార్ రెడ్డి, ఆ శాఖ స్టేట్ డైరెక్టర్ ఎం ఎన్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ మనోజ్, స్టేట్ నోడల్ ఆఫీసర్ నారాయణరావు ఉన్నారు.



# తక్షణం పెంచిన కూలీ రేట్ల జిఓ విడుదల

### హమాలీలకు పెంచిన రేట్లను తక్షణమే అమలు చేయాలి
### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్



**ప్రజాపక్షం/కోదాడ:** హమాలీలకు పెంచిన రెట్లను తక్షణమే అమలు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం కోదాడ పట్టణంలోని సివిల్ సప్లై గోదాముల వద్ద గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న హమాలీల సమ్మె శిబిరానికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గతంలో ఒప్పుకున్న హమాలీ రేట్లు రూ.26 రూపాయల నుండి రూ.29 రూపాయల జీవోను డిసెంబర్ 31 వరకు విడుదల చేస్తామన్న కమిషనర్ ఇంత వరకు విడుదల చేయక పోవడం బాధాకరమన్నారు. అదే విధంగా బోనస్ 7500నుండి 10000 పెంచాలని, కుట్టుకూలి 1200 నుండి 1500 రూపాయలు, మహిళ కార్మికులకు 6000 నుండి పదివేలు పెంచాలని, ఈఎస్ఐ కార్డులు, హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. డిసెంబర్ 18న సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. కార్మికుల స మస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోదాం అధ్యక్షులు పొలంపల్లి కొండలు, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, గౌరినాయుడు, షేక్ నాగులమీరా పాల్గొన్నారు.

### హమాలీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: గోద శ్రీరాములు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటియుసి ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జిఓను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి చేస్తున్న నిరవధిక సమ్మె 2వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు గోద శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడుతూ సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వ య్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్ట య్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

### జిఒను విడుదల చేయాలి : ఎండి ఇమ్రాన్ డిమాండ్

**ప్రజాపక్షం/మోత్కూర్** : హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె సివిల్ సప్లయి రెండవ రోజున కొనసాగుతుంది. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జిఓ ను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జిఓను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి చేస్తున్న నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, ఏఐటీయూసీ నాయకులు గొలుసుల యాదగిరి, సివిల్ సప్లయి హమాలి యూనియన్ మోత్కూర్ పాయింట్ అధ్యక్షులు పురుగుల రవి, హమాలీ యూనియన్ సీనియర్ నాయకులు పురుగుల మారయ్య, జీడయ్య, పరశురాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సివిల్ సప్లయ్ హామాలీ కార్మికులకు పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగె నరసింహాలు అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు శివరాత్రి సమ్మయ్య, బండ స్వామి, తోటకూర అంజయ్య, మోటి నగేష్, ఏనుగ అచ్చాలు, గౌరిగి రవి, పెంటయ్య, మోటి వెంకటేష్, ఉప్పలయ్య, మహేష్ పాల్గొన్నారు.

### డిమాండ్లను నెరవేర్చాలి : శ్రీనివాస్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్ చేశా రు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెకులో భాగంగా హుజూర్‌నగర్ లోని వ్యవసాయమార్కెట్ కమిటీలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు సమ్మెను కొనసాగించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్ సమ్మెలో పాల్గొని హమాలీ కార్మికులకు మద్దతుగా నిలిచారు. కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సైదులు, వెంకన్న, గోపి, బాలాజీ,భిక్షం,వెంకన్న,వీరేశం పాల్గొన్నారు.



### ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్ల జిఒ విడుదల చేయాలి: సిపిఐ డిమాండ్

**ప్రజాపక్షం/నల్లగొండ:** రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సివిల్ సప్లై రేట్ల ఒప్పందం కాలపరమితి ముగిసి సంవత్సరం దాటిపోయింది. అక్టోబర్ నెలలో సెవిల్ సప్లై అధికారులకు యూనియన్ నాయకులకు మధ్య చర్చలు జరిగి రేట్లు పెరిగినప్పటికీ నేటికి కూడా జీవో విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు గురువారం నల్లగొండ సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద జరిగిన హమాలీ కార్మికుల రెండవ రోజు సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్వింటాల్కు 26 రూపాయిలు నుండి 29 రూపాయలకు ,ఇతర పెరిగిన రేట్ల జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు.పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోనందుకు సమ్మేచేస్తున్నారని. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి,కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు,బుచ్చయ్య,నాగరాజు, జానయ్య, శివ,రాంబాబు, సైదులు,శ్రీను, సోమయ్య,ఎల్లయ్య, లింగస్వామి ,రామస్వామి,యాదయ్య,గిరి,జానీ తదితరులు పాల్గొన్నారు.







## కామ్రేడ్ బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శం



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కామ్రేడ్ ఎబి బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో బర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 25 1924లో బెంగాల్‌లోని బరిసాల్ గ్రామంలో జన్మించిన ఆయన 15వ ఏళ్ళ వయస్సు నుండే కమ్యూనిస్టు భావాలు కలిగి కార్మిక నేతగా ఏఐటియుసి అధ్యక్షులుగా ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, ఎల్లవుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.



బర్ధన్ ఆశయాలను కొనసాగిస్తాం...

**ప్రజాపక్షం/దేవరకొండ:** సిపిఐ జాతీయ అగ్రనాయకుడు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర జీవి కామ్రేడ్ ఏబి. బర్ధన్ జీవి తం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలకు పునరంకితమవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. గురువా రం అమర జీవి కామ్రేడ్ బర్ధన్ 9వ, వర్ధంతి సం దర్భంగా దేవరకొండలోని సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్లో బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయు లు, పట్టణ కార్యదర్శి వెంకట్రాములు, మైనోద్దీన్, యాద య్య, వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శులు బుచ్చ య్య, నగేష్, నాయకులు మల్లయ్య, మల్లేష్, శ్రీను, ఆనంద్, గెల్వయ్య, రాజమల్లయ్య, లాలయ్య, కృష్ణారెడ్డి, పాండు, శ్రీను, యాదయ్య, మధు పాల్గొన్నారు.

## జర్నలిజం విలువలతో ప్రజా సమస్యలపై పోరాడే దినపత్రిక 'ప్రజాపక్షం'



ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జర్నలిజం మోటో, అసలైన విలువలతో ప్రజా సమస్యల పట్ల నిత్యం పోరాడుతూ ప్రతి అక్షరం ప్రజల కోసం అనే నినాదంతో నిజాలను నిగ్గు తేల్చే విధంగా నిర్భయంగా వార్తలు రాస్తూ పాఠకుల విశ్వాసం చూరగొన్న పత్రిక ప్రజాపక్షమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాపక్షం 2025 క్యాలెండర్లను, డైరీని ఆయన గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ప్రజాపక్షం ఎడిటర్, స్టాఫ్ సిబ్బందికి, రిపోర్టర్లకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిఆర్వో దుడుక రామకృష్ణ, భువనగిరి రిపోర్టర్స్ కనుక బాల కృష్ణ, బొబ్బిలి ఉమామహేశ్వర్, బీబీనగర్ రిపోర్టర్ సంజీవరావు, పోచంపల్లి రిపోర్టర్ దేవరకొండ అశోక్ పాల్గొన్నారు.

### ప్రజల పక్షమే ప్రజాపక్షం...
### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అక్షర సత్యాలతో అనునిత్యం ప్రజల పక్షానే ప్రజాపక్షం దినపత్రిక నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం ముందు ప్రజాపక్షం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దేవరం మల్లీశ్వరీ,హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్,దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్,జక్కుల శ్రీనివాస్,జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు ప్రభుత్వానికి వారధి పత్రికలే

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రజలకు ప్రభుత్వానిక వారధి పత్రికలే అని మోటకొండూర్ తహశీల్దార్ శాంతిలాల్ అన్నారు. ఆయన గురువారం ప్రజాపక్షం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, సర్వేయర్ శివకుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## ఆన్‌లైన్ టెట్ పరీక్ష కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** గురువారం నుండి ఈనెల 20 వరకు నిర్వహి స్తున్న ఆన్‌లైన్ టెట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్ లో ఉన్న ఎస్‌పిఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేసి పరీక్షకు కేటాయించిన అభ్యర్థులు, హాజరైన అభ్యర్థులు, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెట్ పరీక్ష నిర్వహణ లో భాగంగా ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్షలు నిర్వహిస్తున్న విష యం తెలిసిందే. ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు 2 విడతల్లో ఆన్ లైన్ ద్వారా టెట్ పరీక్ష లు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన పరీక్షను ఆమె తనిఖీ చేశారు. కాగా ఈ కేంద్రానికి 180 మంది అభ్యర్థులను కేటాయించగా, గురువారం నాటి ఉదయం పరీక్షకు 118 మంది హాజరైనట్లు నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మొదటి రోజు జిల్లాలో నిర్వ హించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డీఈఓ బిక్షపతి ఉన్నారు.

## ఐఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెపల్లి ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు అన్నారు. బుధవారం నల్లగొండ లోని బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన ఐఏఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిరిగిరి వెంకటరెడ్డి, గిరి లింగయ్య గౌడ్ లతో కలిసి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, నాయకులు గుర్రం వెంకటరెడ్డి, గుండె వెంకటేశ్వర్లు, అనంతుల శంకరయ్య, భువనగిరి రవి, బరిగల వెంకటేష్, భీమ అర్జున్ రెడ్డి, మిరియాల లెనిన్ బాబు, సంద యాదయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, బ్రహ్మాచారి, దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/చింతపల్లి:** మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతం అలివేలు సంజీవరెడ్డిని బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్ గురువారం ఆయన స్వగృహంలో కలుసుకొని పరామర్శించారు. సంజీవరెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన పుల్లెముల దశరథ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని ధైర్యపురి గ్రామానికి చెందిన రమావత్ కేశవులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును రవీంద్రకుమార్ వారి కుటుంబానికి అందించారు. మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు దండేటికర్ విజయ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర





## కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో 'ప్రజాపక్షం' 2025 క్యాలెండర్‌ను డిపిఆర్ఒ సంపత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురేష్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో 'ప్రజాపక్షం' కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జర్నలిస్టులు శ్రీధర్, షఫీ, రవి ప్రసాద్, ఫజల్, రాజు, సురేష్, సోమన్న, వెంకట్ స్వామి, పోచన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రొఫెసర్లను నిర్మించాలి: కలెక్టర్‌కు వినతి పత్రం**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రొఫెసర్లను నియమించాలని కోరుతూ వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. గురువారం బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు మెడికల్ కళాశాల ముందు ధర్నా చేశారు. అనంతరం మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యకు, మౌలిక వసతులు కల్పించాలని పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేక పోవడంతో తరగతి గదుల్లో ఖాళీగా కూర్చునే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ల్యాబ్ లో అవసరమైన పరికరాలు లేవని, కళాశాల వసతిగృహం సమస్యల నిలయంగా మారిందని వాపోయారు. కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేవని, జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ప్రాక్టికల్ చేయడానికి వెళితే అక్కడ సైతం విద్యార్థులను పట్టించుకోనే నాథులు లేరని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రంగాల్లో వెనుకబడ్డ కొమురం భీం జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిగా పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంతో ఎమ్మెల్యే బేటీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బేటీ అయ్యారు. నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్ళారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు లక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ అదనపు ఎస్‌పి రాజేష్ మీనా..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్‌కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి,పూలమొక్కను అందించి నూతనన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.జిల్లాకు బదిలీపై వచ్చిన సబ్ డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా 'ప్రజాపక్షం' ముందడుగు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాపక్షం దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని నిర్మల్ జిల్లా డిపిఆర్ఓ విష్ణు కుమార్ అన్నారు. గురువారం రోజు డిపిఆర్ఓ కార్యాలయంలో ప్రజాపక్షం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ ప్రజాపక్షం దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు.అదే ఒకవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం ప్రజాపక్షం దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వెంకగారి భూమయ్య, మధు, మహేష్, సతీష్, లింగేశ్వర్, రమణ, భోజన్న, నరేష్, సునీల్, నవీన్, నరేష్, అదిలాబాద్ జిల్లా రిపోర్టర్స్ నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువ రైతు ఆత్మహత్య..



**ప్రజాపక్షం/మామడ:** యువ రైతు ధన్నూరి వెల్మ రమేష్ రెడ్డి(35) గురువారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికంగా కౌలు వ్యవసాయం చస్తున్నాడు,వ్యవసాయలో నష్టం రావడంతో అప్పులు ఎక్కువై యాపచెట్టుకు ఉరి పెట్టుకున్నాడు,గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండేవాడు,గ్రామంల మొత్తం సోఖసంద్రంలో మునిగి పొయింది.వీళ్ళ తండ్రి కూడా 13 సంవత్సరాల క్రితం ఉరి పెట్టుకొని చనిపోయాడు అప్పుడు కాంగ్రెస్ ఎ ఏ.ఐ.సిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ వచ్చి పరామర్శించి ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఘటనా స్థలనికి చేరుకుని విచారణ కొనసాగించారు.మృతుడికి భార్య,తల్లి ఉంది.ఎస్సై కేసు నమోదు చేసుకున్నారు.పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాని నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి రైతు మృతి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్‌పల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు గ్రామానికి చెందిన బుట్ట జీవయ్య (63) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున ఉన్న పొలం వద్ద నీరు పెట్టేందుకు వెళ్లాడు. నీళ్లు పెట్టేందుకు మోటారు ఆన్ చేయగా పనిచేయక పోవడంతో నదిలోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడక రైతు మృతి చెందాడు. సమీప పొలాల వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీసారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## షీటీమ్‌పై విద్యార్థినులకు అవగాహన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కళాబృందం సభ్యులు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు షీ టీంను ఎలాంటి సందర్భంలో ఉపయోగించుకోవాలో తెలియజేస్తూ మీరు నివసించే ప్రాంతంలో, చదువుకునే ప్రాంతంలో, ఉద్యోగం చేసే చోట్ల పోకిరీల నుండి వేదింపులు ఎదురైతే వెంటనే షీటీంకు సమాచారం అందించాలని, వారు తక్షణమే మీరు ఉన్న చోటకు చేరుకుని మీకు రక్షణ కల్పిస్తారని వారు విద్యార్థినీలకు తమ కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**ప్రజాపక్షం/కొల్చారం:** ఓ వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన చాకలి జ్యోతి 26 తన భర్త చాకలి శ్రీనివాస్, నిత్యం మద్యం సేవించి వేధిస్తున్నాడని ప్రతి రోజు గొడవల కారణంగా వేధింపులు ఎక్కువ కావడంతో విసుగు చెందిన జ్యోతి ఇంటి నుండి బుధవారం రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోవడంతోవాళ్ల తల్లి గారైన చిలప్ చెడు గ్రామం లోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంటి నుండి వెళ్లిన జ్యోతి గురించి బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో గురువారం జ్యోతి తండ్రి చాకలి భాగయ్య కొల్చారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాగయ్య ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ వెల్లడించారు.

## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్:** ప్రజాపక్షం తెలుగు దిన పత్రిక ఎల్లప్పుడు ప్రజల పక్షామే నిలుస్తోందని లక్షెట్టిపేట పట్టణ రెండవ ఎస్ఐ రామయ్య అన్నారు. గురువారం ప్రజాపక్షం తెలుగు దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్‌స్టేషన్ లో సిబ్బంది తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్ ఓరగంటి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాను ముందంజలో నిలుపుదాం

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** నూతన సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యార్థులకోసం దుప్పట్లు, నోట్‌బుక్‌లు అందజేత**

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల వారు అందించిన దుప్పట్లు, నోట్ బుక్‌లను ఎగ్జామ్‌ప్యాడ్లు, పెన్నులను కలెక్టర్ స్వీకరించి వాటిని సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు అందజేస్తామన్నారు. బుకెలు, శాలువలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెంట్లు, నోట్‌బుక్‌లు తేవాలన్నారు. ప్రస్తుత చలికాలం నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.

## కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఎఐటియుసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్ మాట్లాడుతూ పెరిగిన రేట్ల జిఒ వెంటనే విడుదల చేయాలని, ఏరియర్స్, ఇఎస్ఐ,రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, 10 లక్షల బీమా, హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, భూమి, నిరుపేదలకు మూడు ఎకరాల భూమి, నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలనుకుంటున్న నగదు బదిలి వెంటనే రద్దుయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో శ్రీనివాస్, మోహన్, తుకారం, కొమురక్క, సత్యనారాయణ, కిషన్, అంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలు, స్వీపర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** హమాలీలు, స్వీపర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య అన్నారు. గురువారం సివిల్ సప్లయి కార్పోరేషన్‌లో పని చేస్తున్న హమాలీలు స్వీపర్ల సమ్మె రెండవ రోజులో భాగంగా మండల పాయింట్ ముందు మోకాళ్లపై కూర్చొని కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా నిత్యం రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు బియ్యం పంపిణీ చేస్తూ ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు తేవటానికి పని చేస్తున్న హమాలీలు, స్వీపర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరికాదన్నారు. రేట్లు పెరగటానికి 13నెలల కాలపరిమితమవుతున్న యూనియన్ ద్వారా పోరాడి రేట్లు పెంచుకున్న జిఒ ఇవ్వటంలో నిర్లక్ష్యం చేయటం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత అక్టోబర్‌లో యూనియన్ నాయకత్వం, కమీసనర్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి సంబంధించిన జిఓను విడుదల చేసి కార్మికులకు రావల్సిన బకాయి వేతనాలను జనవరి ౨౪ నుండి అమలు చేయాలని పది లక్షల ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండవ రోజు సమ్మెకు జిల్లా కుకింగ్ గ్యాస్ ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు హన్మాండ్లు, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు భానుచందర్ మద్దదు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, కైసర్, నాగరాజు, జావిద్ రాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

## వేడుకల విందు కోసం చోరీ..

### వివరాలు వెల్లడించిన ఎస్‌పి జానకీ షర్మిలా..



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణ శివారు లోని నాగదేవత ఆలయంలో చోరి ఘటన కేసు 48 గంట వ్యవధిలో పోలీసులు చేధించారు. బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, పట్టణ సిఐ గోపినాథ్ లు సంబంధిత చోరి ఘటన చేధించేందుకు గాను ప్రతిష్ఠాత్మకంగా వ్యవహరించి సాధించారు.గురువారం ఉదయం బైంసాలోని ఏఎస్పి క్యాంప్ ఆఫీస్‌లో జిల్లా ఎస్పి డా.జానకీ షర్మిలా చోరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బైంసా మండలం చుచుంద్ గ్రామానికి చెందిన విశాల్, సంఘ రతన్ అనే ఇద్దరు స్నేహితులు.నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను డబ్బులు లేకపోవడంతో చోరి చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగానే నాగదేవత ఆలయానికి వెళ్లి మందిర తాళం పగలగొట్టి లోనికి వెళ్లి దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీ కానుకలతో పాటు గుడిలోని గంటలను సైతం వీరు చోరి చేశారు. సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసిన బైంసా పట్టణ పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా వ్యవహారించి దొంగలను పట్టుకున్నారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో దొంగలిద్దరూ ధరించిన దుస్తులకు ఆలయంలోని పసుపు, కుంకుమ అంటుకుంది. అంతే కాకుండా చోరి జరిగిన సమయంలో ఉదయం 4 గంటల నుండి 6 గంటల సమయంలో పట్టణ ప్రవేశ మార్గంలోని సీసీ కెమెరాలన్నింటిని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంలో చోరికి పాల్పడ్డిన ఇద్దరిలో ఒకరికి పసుపు, కుంకుమ అంటినట్లుగా గుర్తించి అనుమానితుడి భావించి విచారణ చేపట్టారు.ఆ తర్వాత సంబంధిత వ్యక్తులు ఇద్దరు చోరికి పాల్పడ్డట్లుగా నిర్ధారించి గురువారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.48 గంటల వ్యవధిలో కేసును చేధించిన బైంసా ఏఎస్‌పి అవినాష్ కుమార్,టౌన్ సీఐ గోపినాథ్ తో పాటు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందించారు.

## నిస్వార్థ సేవకులు విలేకరులు

**ప్రజాపక్షం/జన్నారం:** నిస్వార్థ సేవకలు విలేకరులు అని, సమాజ శ్రేయస్సుకు కృషి చేసేది పత్రికలు అని టియుడబ్ల్యుజె మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరి నర్సయ్య అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ప్రజాపక్షం దిన పత్రిక 2025 నూతన సంవత్సరల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ గ్రామాల్లో పట్టణాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిస్వార్థంగా సేవ చేస్తున్నది విలేఖరులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల లింగన్న, పూదరి సత్యం, ఐలవేణి నర్సయ్య, శ్రీనివాస్, పర్ల శంకర్, ఆంధ్ర పురుషోత్తం, గోపి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## రైతు భరోసాకు ఆంక్షలు అవసరమా...

### రైతుల ప్రశ్న

**ప్రజాపక్షం/నందిపేట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ఇబ్బంది పెడుతుందని రైతు భరోసాకు ఆంక్షలు అవసరమా అంటూ నందిపేట్ రైతు నాయకులు అడుగుతున్నారు. ప్రభుత్వం రైతుల విషయంలో నిర్లక్ష్య దోరణి అవలంబిస్తుందని రుణ మాఫీ సక్రమంగా జరగలేదని, చాలా మంది రైతులు ఎదురుచూస్తున్నారని వారు అంటున్నారు. అలాగే రైతు భరోసా ఖరీఫ్‌లో ఇవ్వలేదని, ఈ రబీలో ఇస్తామని చెప్పిన వాటికి ఆంక్షలు పెట్టి అప్పుడు ఇస్తాం ఇప్పుడు ఇస్తామంటు కాలయాపన చేయడం బాధాకరమని ప్రజా సంఘాల, రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఖరీఫ్‌లో ఒక్క పంటకు సరిపోయే నీటిని అందించే బోరుబావులు ఎన్నో ఉన్నాయి. అలాంటి వారు రబీ పంట వేస్తే చేతికి రాదని ఎండిపోతుందని నాటడం లేదు. వారికి ఈ పథకాలు వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ఖరీఫ్‌లో పంట వేసిన వారందరికి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## హమాలీల న్యాయమైన డిమాండ్లకు పరిష్కరం...



**ప్రజాపక్షం/బాన్సువాడ:** సివిల్ సప్లయి హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు బాన్సువాడలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధికసమ్మె గురువారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీలకు పెంచిన రేట్లను జివోను వెంటనే విడుదల చేయాలని, హమాలీలకు పది లక్షల ప్రమాదబీమా కల్పించి, మహిళా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, పనిభద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూమయ్య, చిన్న సాయిలు, సాయిలు, గంపల సాయిలు, రెంజర్ల హన్మాండ్లు, భూదవ్వ, హమాలీలు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్‌తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలు

**ప్రజాఫక్షం/సదాశివపేట:** సదాశివపేట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 సంబరాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ కేక్ కట్ చేసి అందరికి మంచి జరగాలని, అందరూ సుఖశాంతులతో అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని ,కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ప్రజా పోరాటాలు వర్ధిల్లాలని ఓవరాల్‌గా అందరికి మంచి చేకూరాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ షఫి, ఏఐటియుసి నాయకులు, శంకరప్ప ,మగ్దూమ్ ,నగర్ ఇన్చార్జ్ , సాదిక్, అలి, రైతు సంఘం నాయకులు కె. విష్ణువర్ధన్ రెడ్డి ముస్తాఫా, ఎండి బషీర్ ,టీ ప్రభాకర్, ఎండి గౌస్ లింగం, యాదవ్, మహిళా నాయకులు సిపిఐ శ్రామిక మహిళా నాయకురాలు ,అనుసూజ బుజ్జమ్మ, ఉద్యమ మహిళా సమాఖ్య నాయకులరాలు ఆర్ లక్ష్మి , దేవిబాయి, బిపాషా, శంకరమ్మ, రజిని యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరంలో అధికారులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

### కలెక్టర్ వల్లూరి క్రాంతి



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు ,ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారులనుద్దేశించి మాట్లాడారు. గత సంత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని,ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంత పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు ,ఆర్డీఓలు ,తహసీల్దారులు, టీఎన్‌జిఓ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

# రోహిత్‌కు విశ్రాంతి... బుమ్రాకు కెప్టెన్సీ?



**సిడ్నీ టెస్టులో ఆసక్తికరంగా మారిన భారత తుది జట్టు కూర్పు**

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు భారత జట్టుకు అత్యంత కీలకం. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పకుండా గెలవాల్సిందే. అయితే, కీలకమైన ఈ పోరుకు ముందు భారత జట్టు కూర్పు అత్యంత క్లిష్టంగా మారింది. ఏకంగా సారథి రోహిత్ శర్మకు విశ్రాంతి ఇస్తారనే కథనాలు వస్తున్నాయి. పేలవ ఫామ్‌తో సిరీస్‌లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించని విషయం తెలిసిందే. దీంతో అతడిని విశ్రాంతి పేరుతో పక్కన పెడతారని తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా రోహిత్ విషయంలో కఠినంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ గైర్హాజరీలో మరోసారి భారత జట్టును జస్‌ప్రీత్ బుమ్రానే నడిపించనున్నాడు. ఇప్పుడు జట్టుకు అతడే వైస్ కెప్టెన్. అంతేకాకుండా, పెర్త్ టెస్టులో బుమ్రా నాయకత్వంలోనే టీమ్‌ఇండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. రోహిత్‌కు విశ్రాంతి ఇచ్చి గత మ్యాచ్‌లో ఆడని శుభ్‌మన్ గిల్‌కు ఛాన్స్ ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోందని కథనాలు వస్తున్నాయి. అప్పుడు యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. మెల్‌బోర్న్ మ్యాచ్‌లో రోహిత్ ఓపెనర్‌గా రావడంతో కేఎల్ వన్‌డౌన్‌కు మారాడు. ఈ సిరీస్‌లో ఓపెనర్‌గా విజయవంతమైన కేఎల్.. వన్‌డౌన్‌లో మాత్రం విఫలమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తనకిష్టమైన ప్లేస్‌కు రావొచ్చు. అలాగే ఈ సిరీస్‌లో తన స్థాయి ప్రదర్శన ఇవ్వడంలో విఫలమైన రిషభ్ పంత్‌నూ పక్కన పెట్టేయనున్నట్లు తెలుస్తోంది. అతడికి బదులు ధ్రువ్ జురెల్‌ను తీసుకొనేందుకు మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. పెద్దగా ప్రభావం చూపని ఆకాశ్‌దీప్ స్థానంలోనూ యువ పేసర్ ప్రసిధ్ కృష్ణకు ఛాన్స్ దక్కనుంది. ఆకాశ్‌దీప్ గాయం కారణంగా వైదొలిగినట్లు ఇప్పటికే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు.

**ఇది గెలిస్తే రేసులో ఉంటాం..**

ఆసీస్ గడ్డపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీని హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో భారత్ అడుగు పెట్టింది. తొలి మ్యాచ్‌లోనే గెలిచి పర్యటనను ఘనంగా ప్రారంభించింది. ఇక గులాబీ టెస్టులో ఘోర ఓటమితో ఇబ్బంది పడింది. ఆ తర్వాత గబ్బా టెస్టులో భారత పోరాటానికి వరుణుడు కలిసొచ్చాడు. డ్రాతో సరిపెట్టుకోగలిగాం. కానీ బాక్సింగ్ డే టెస్టులో మాత్రం ఒకరిద్దరు మినహా.. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పరాభవం ఎదురైంది. దీంతో 2-1 ఆధిక్యంలోకి ఆసీస్ కొనసాగుతోంది. ఇప్పుడు సిడ్నీలో విజయం సాధించకపోతే సిరీస్ ఓటమితో పాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు కూడా గల్లంతు కావడం ఖాయం.

# గంభీర్‌కు గండం



కొన్నేళ్లుగా భారత క్రికెట్‌కు మూలస్తంభాలుగా ఉన్న రోహిత్ శర్మ, కోహ్లి త్వరలో రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. భారత జట్టు సంధి దశలో ఉన్న కీలక సమయంలో కోచ్ గౌతమ్ గంభీర్, సహాయ సిబ్బంది భవిష్యత్ సవాళ్లకు తగినట్టుగా టీమిండియాను ఎలా నడిపిస్తారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గామారింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో సమతుల్యమైన జట్టును ఎంపిక చేయడం సంక్లిష్టంగా మారింది. సిరీస్ చేజారకుండా ఉండాలంటే సిడ్నీలో జరిగే ఐదో టెస్ట్‌లో భారత్ నెగ్గి తీరాల్సిందే. కాగా, వరుస వైఫల్యాల నేపథ్యంలో టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో అనిశ్చితి నెలకొందనే టాక్ రోజురోజుకూ పెరుగుతోంది. జట్టులోకి ఎక్కువ మంది ప్లేయర్లతో గంభీర్‌కు శ్రుతి కుదరడం లేదనే ప్రచారం సాగుతోంది. రవిశాస్త్రి, ద్రవిడ్ తరహాలో ఆటగాళ్లతో సమాచార మార్పిడి సజావుగా జరగడం లేదనేది ప్రముఖంగా వినిపిస్తున్న ఆరోపణ. సీనియర్లు కాకుండా.. ఈ మధ్య కాలంలో జట్టులో చోటును సుస్థిరం చేసుకొన్న కొందరు క్రికెటర్లు గౌతీ తీరుపై అసంతృప్తిగా ఉన్నారని సమాచారం.

**అలా జరిగితే.. ఉద్వాసనే?**

'మరో టెస్ట్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్. టీమిండియా ప్రదర్శన మెరుగుపడకపోతే మాత్రం కోచ్‌గా గంభీర్ పోస్టు ప్రమాదంలో పడినట్టేన'ని బోర్డు అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ప్రయోగాలు చేస్తుండడంతో జట్టులోని ఆటగాళ్లు కూడా అభద్రతా భావానికి లోనవుతున్నారని తెలుస్తోంది. బీసీసీఐలో ఖాళీ అయిన పదవులు భర్తీ అయిన తర్వాత.. భారత జట్టుపై కొన్ని నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది.

## రోహిత్ శర్మ రిటైర్ అయినా ఆశ్చర్యం లేదు: రవిశాస్త్రి

రాబోయే రోజుల్లో రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి వీడ్కోలు తీసుకున్నా.. దాంట్లో ఆశ్చర్యం ఏమీ ఉండబోదని మాజీ కోచ్ రవి శాస్త్రి అన్నారు. శుభమన్ గిల్ లాంటి యువ క్రికెటర్లు ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లోని చివరి అయిదు ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ అత్యధికంగా 10 రన్స్ కూడా చేయలేకపోయాడు. రేపటి నుంచి ప్రారంభం అయ్యే సిడ్నీ టెస్టుకు ముందు గురువారం జరిగిన మీడియా సమావేశానికి రోహిత్ రాకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. టెస్టు కెరీర్‌పై రోహిత్ ఓ నిర్ణయం తీసుకుంటాడని, ఒకవేళ అతను రిటైర్ అయినా షాక్ అయ్యేది ఏమీ లేదని, ఎందుకంటే అతనే యువకుడిగా మారడం లేదన్నారు. శుభమన్ గిల్ గత ఏడాది 40 యావరేజ్‌తో బ్యాటింగ్ చేశాడని, అలాంటి ప్లేయర్ వృధాగా ఉన్నాడని, ఇలాంటి సందర్భంలో రోహిత్ రిటైర్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు. ఆసీస్‌తో సిరీస్‌లో రోహిత్ తన ఫీట్ మూమెంట్‌తో ఇబ్బందిపడినట్లు రవిశాస్త్రి తెలిపాడు. ఒకవేళ సిడ్నీ టెస్టులో ఆడితే, అప్పుడు రోహిత్ ప్రత్యర్థి బౌలర్లను టార్గెట్ చేసి పరుగుల వరద సృష్టించాలన్నాడు. అయిదో టెస్టును గెలిచి, సిరీస్‌ను సజీవంగా ఉంచాలన్నాడు.

# రీల్

## గేమ్ ఛేంజర్ ట్రైలర్ రిలీజ్




గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీని 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలి పెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. అంటూ మొదలైంది ట్రైలర్. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ సాగుతున్న డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. శంకర్ ఓ వైపు రాంచరణ్ అభిమానులకు కావాల్సిన ఎలిమెంట్స్ మిస్సవకుండా చూసుకుంటూనే.. మరోవైపు పొలిటికల్ టచ్ ఇస్తూ కట్ చేసిన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. రాంచరణ్ మల్టీ షేడ్స్‌లో కనిపిస్తూ అభిమానులకు ఫుల్‌మీల్స్ అందించబోతున్నట్టు ట్రైలర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఫ్యాన్స్‌కు పూనకాలే..

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఇందులో భాగంగా ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్ లాంచ్ చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా కాంబోలో సాగే స్టైలిష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను థమన్, వాగ్దేవి పాడారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు.




ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4న Texas Trust CU Theatreలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ FIERCE Track నెట్టింట వైరల్ అవుతోంది. దబిడి దిబిడి సాంగ్‌పై మీరూ ఓ లుక్కేయండి మరి.

## రాజమౌళి, మహేశ్‌బాబు ప్రాజెక్ట్ షురూ!



ఇప్పుడు ఇండియన్ సినిమా అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో చేస్తున్న సెన్సేషనల్ చిత్రం అనే చెప్పాలి. మహేష్ కెరీర్‌లో 29వ సినిమాగా మహేష్, రాజమౌళి కాంబినేషన్‌లో మొదటి సినిమాగా ఇది తెరకెక్కుతుంది. అయితే ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణంలో మేకర్స్ గురువారం సైలెంట్‌గా ముహూర్త కార్యక్రమాలు చేసేసారు. హైదరాబాద్ లోనే అల్యూమియం ఫ్యాక్టరీలో చిత్రం ప్రధాన బృందం మాత్రమే ఈ ముహూర్త కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే ఎలాంటి ఫోటో లేదా వీడియో ఫుటేజ్‌ని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చెయ్యలేదు. కానీ సినిమా అయితే నేడే ఆరంభం అయ్యింది. మరి అధికారికంగా అనౌన్సమెంట్ కోసం అభిమానులు ఇపుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే ఆల్రెడీ సోషల్ మీడియాలో కూడా ఫ్యాన్స్ ట్రెండింగ్ చేస్తూ అదరగొడుతున్నారు.

## నేరెళ్ల ఇసుక మాఫియా బాధితులకు పరిహారం ఇచ్చారా?

### పోలీసులపై చర్యలు తీసుకున్నారా? వివరణ కోరిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, రామచంద్రాపురాలలో 8 మంది దళితులపై ఇసుక మాఫియా దాడి ఘటనపై దర్యాప్తు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. దాడి చిత్రహింసలకు సంబంధించి నమోదైన కేసు దర్యాప్తు పురోగతిని తెలియజేయాలంది. చీర్లవంచ, కొదురుపాక ప్రాంతాల నుంచి ఇసుక లారీలు, టిప్పర్లు తిరగడంతో ప్రమాదాలపై 2017 జులైలో దళితేలు నిరసన వ్యక్తం చేసిన సంఘటనలో 8 మంది దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు చిత్రహింసలకు గురి చేశారంటూ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మ ణ్, రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పిల్స్ వేశారు. వీటిని చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. బాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేశారో లేదో చెప్పాలని, బాధితులకు పరిహారం ఇచ్చారో లేదో చెప్పాలని, అసలు కేసు దర్యాప్తు ఏదశలో ఉందో చెప్పాలని పోలీసులను, ప్రభుత్వాన్ని ఆదేశించింది. తొలుత ప్రభుత్వ ప్లీడర్ వాయిదా వేయాలని కోరడంతో హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీంతో అదనపు అడ్వొకేట్ జనరల్ వచ్చి పోలీసులపై కేసు పెట్టామని చెప్పి వాయిదా అడిగారు. దీంతో విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా పడింది.

## ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును మొత్తం కేంద్రమే చేపట్టాలని కోరాం

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును మొత్తం కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని కేంద్ర మంత్రి గడ్కరీని తెలంగాణ సిఎం రేవంత్‌రెడిడ కోరినట్లు ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో విలేకరులతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ అయితే ముందు ల్యాండ్ సేకరించాలని కేంద్ర మంత్రి తమ కు సూచించారన్నారు. దోచుకునే, దాచుకునే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. ఇష్టా రీతిన ప్రాజెక్టు కాస్ట్ పెంచారు కాబట్టే..7 వేల కోట్ల ప్రాజెక్టులో 12 వేల అవినీతి జరిగిందని కెటిఆర్ అంటున్నాడని విమర్శించారు. కెటిఆర్ లాగే అందరూ చేస్తారనుకుంటున్నారన్నారు. కెసిఆర్ లా ప్రతిపక్షంను లేకుండా చేయాలనుకోవడం తమకు లేదు.. బలమైన ప్రతిపక్షం ఉండాలనుకుంటున్నాం అని స్పష్టం చేశారు. కెసిఆర్ ఎలాగూ బయటకు రాడు.. హరీష్ రావు, కెటిఆర్, కవిత అయినా సమర్ధవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తే మంచిదని సూచించారు. 2025లో అయినా బిఆర్‌ఎస్ నేతలకు జ్ఞానోదయం కలగాలి అని అన్నారు. రైతు భరోసా విషయంలో బిఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని తెలిపారు.కెసిఆర్ అనాలోచిత నిర్ణయం వల్ల రైతు బంధులో 22 వేల కోట్ల రూపాయలు అనర్హులకు ఇచ్చారని తెలిపారు. ఈ ఫార్ములా కేసులో కెటిఆర్ రోజు కో మాట మాట్లాడుతున్నాడని, ఒకరోజు సంబంధం లేదు అంటాడు.. మరోక రోజు అధికారులకు సంబంధం లేదు.. అంతా నేనే చేసాను అంటాడని అని పేర్కొన్నారు. పుష్ప అరెస్ట్‌తో రేవంత్ రెడ్డి పాన్ ఇండియా సిఎం అయ్యారన్నారు.

# సిఫారసులు అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది ఆగస్టు 2న అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పరీక్ష సమగ్రతను రాజీ చేసే వ్యవస్థాగత లీక్ లేదా దుర్వినియోగాన్ని సూచించడానికి తగిన మెటీరియల్ ప్రస్తుతం రికార్డులో లేదని తెలిపింది. ఇది నేషనల్ టెస్ట్ ఏజెన్సీ పనితీరును సమీక్షించడానికి, నీట్ యుజిని పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా చేయడమే కాకుండా పరీక్ష సంస్కరణలను సిఫారసు చేయడానిక భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల నిపుణుల ప్యానెల్ చెల్లింపును విస్తరించింది. కేంద్రం నియమించిన కమిటీ తన నివేదికను దాఖలు చేసిందని, ప్రభుత్వం ప్యానెల్ చేసిన అన్ని సిఫారసులనూ అమలు చేయనున్నదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహ్తా గురువారం న్యాయమూర్తులు పిఎస్.నర్సింహ్మా, మనోజ్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనానికి చెప్పారు. 'మేం అన్ని సిఫారసులను అమలు చేయబోతున్నాం. ఆ విషయాన్ని మేం ఆరు నెలల తర్వాత జాబితా చేయవచ్చు' అని లా ఆఫీసర్ చెప్పారు. అనంతరం విషయం మూడు నెలలపాటు వాయిదా వేయబడింది. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్‌ఎల్‌పి)ను ఏప్రిల్ నెలలో జాబితా చేయండి అని ధర్మాసనం తెలిపింది. ప్రశ్నల ముద్రణ వంటి సమస్యలకు సంబంధించిన కొన్ని వివరాలు ఉన్నందున మొత్తం నివేదికను రికార్డులో ఉంచలేదు. గత ఏడాది అక్టోబరు 21న పరీక్షల సంస్కరణలపై కేంద్రం నియమించిన ఏడుగురు సభ్యుల నిపుణ ల కమిటీ తన నివేదికను దాఖలు చేసేందుకు అ త్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గడువు పొడిగించింది. నీట్ యుజి అడ్మీషన్ అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ప్రోగ్రామ్‌ల కోసం నేషనల్ టెస్ట్ ఏజెన్సీచే ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతున్నది. రాధాకృష్ణన్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల నిపుణుల ప్యానెల్‌లో రణ్‌దీప్ గులేరియా, బిజె.రావు, రామమూర్తి కె.పంకజ్ బన్సాల్, ఆదత్య మిట్టల్, గోవింద్ జైస్వాల్ ఉన్నారు. కమిటీకి కేంద్రం అప్పగించిన పనులతో పాటు పరీక్షల భద్రత, నిర్వహణ, డేటా సురక్షిత సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చడం వంటి అంశాలతోపాటుగా కమిటీ పంపుతుందని ధర్మాసనం పేర్కొంది. ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్, ఇతర సంబంధిత కోర్సులలో ప్రవేశాల కోసం 2024లో 23లక్షల మంది విద్యార్థులు నీట్ యుజిని తీసుకున్నారు. గత ఏడాది నవంబరులో తాజా నీట్ యుజి 2024పరీక్షకు నిరాకరించిన ఆగస్టు 2తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది.

# తప్పుడు అభిప్రాయం సృష్టి

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది రైతు నాయకులు మీడియాకు బాధ్యతారాహిత్య ప్రకటనలు ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని మరింత జఠిలం చేస్తున్నారని ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. 'కొందరు రైతు నాయకులకు డల్లేవాల్ పట్ల ఉన్న నమ్మకాన్ని మాత్రమే మేం తనిఖీ చేస్తున్నాం' అని డివిజన్ బెంచ్ పేర్కొంది. పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ మాట్లాడుతూ అలాంటి ప్రయత్నాలు ఖండించదగినవని, అవి పరిస్థితిని తీవ్రతరం చేస్తాయన్నారు. రైతునాయకుడు డల్లేవాల్ దీక్షకు భంగం కలగకుండా వైద్యసహాయం అందజేసే ప్రయత్నాలను పంజాబ్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని చెప్పారు. పంజాబ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ఈ కేసులో వర్చువల్‌గా హాజరవుతున్న కారణంగా కోర్టు మెస్సేజ్ ఒక మార్గంలో వెళుతుందని ధర్మాసనం వెల్లడించింది. ఈ కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు జనవరి 6కు వాయిదా వేసింది. పంటలపై కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధమైన హామీ సహా పలు డిమాండ్ల పరిష్కారంపై కేంద్రానికి దిశానిర్దేశం చేయాలని కోరుతూ దాఖలైన తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేసింది. ఈ విషయంలో రైతులు 2021వ సంవత్సరం నుంచి నిరసన కొనసాగిస్తున్నారు.

**మా నిరసన ఎంతకాలం కొనసాగుతుందనేది.. కేంద్రం చేతుల్లోనే : అభిమన్యు**

పార్లమెంటరీ ప్యానెల్ చట్టబద్ధమైన హామీని సిఫారసు చేసినందున తమ డిమాండ్లను ఆమోదించడంలో ఎటువంటి ఆటంకం ఉండదని, తమ ధర్నా (నిరసన)ను ఎంతకాలం కొనసాగించాలనేది కేంద్రం చేతిలోఉన్నదని గురువారం రైతు నాయకుడు అభిమన్యు కోహర్ అన్నారు. రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ ఆమరణ నిరాహారదీక్ష 38వ రోజుకు చేరుకోవడంతో కోహర్ మాట్లాడుతూ డల్లేవాల్ ఆరోగ్యం రోజు రోజుకూ క్షీణిస్తున్నదని, రైతుల కోసం ఆయన తన జీవితాన్ని ఫణంగా పెట్టారని తెలిపారు. ఖనౌరీశంభు సరిహద్దు పాయింట్ వద్ద నిరసన ఇంకెంతకాలం కొనసాగుతుంది అని కోహర్‌ను విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ 'అది కేంద్రం చేతుల్లోనే ఉంది. ఒకవేళ వారు మా డిమాండ్లను పరిష్కరిస్తే' సమాధానం ఇచ్చారు. కొంతమంది రైతు నాయకులు మీడియాకు బాధ్యతారాహిత్య ప్రకటనలు ఇస్తూ తప్పుడు అభిఅభిప్రాయం సృష్టిస్తున్న ఫలితంగా పరిస్థితిని జఠిలం చేస్తున్నారని తప్పుపట్టింది. కోహర్ మాట్లాడుతూ తాము ఇంకా కోర్టు పరిశీలనకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. ఈరోజు ప్రొసీడింగ్స్‌ను అధ్యయనం చేయడం ముఖ్యం అని ఆయన ఖనౌరీలో చెప్పాడు. కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే డల్లేవాల్ భావాలను మాత్రమే రైతునాయకులు వ్యక్తీకరిస్తున్నారని కోహర్ చెప్పారు. 'రాజ్యాంగసంస్థలను మేం ఎప్పుడూ గౌరవిస్తాం' అని కోహర్ తెలిపారు.ఇటీవల జరిగిన ఒక సంఘటనను ప్రస్తావిస్తూ డల్లేవాల్ ఆరోగ్యం విషమించినప్పటికీ, కొన్ని నిమిషాలపాటు స్పృహతప్పి పడిపోయినప్పటికీ రైతుల సమస్యలను విచారించే ఒక ఉన్నత న్యాయస్థానం విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్లు కోహర్ చెప్పారు. 'కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)కు చట్టపరమైన హామీని పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసు చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం దానిని అమలు చేసేలా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వాలని మాత్రమే మేం చెప్పాం' అని కోహర్ వెల్లడించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని ఆయన చెప్పారు. డల్లేవాల్ జీ చేపట్టిన ఆమరణనిరాహార దీక్ష 38వ రోజుకు చేరుకుంది. ఒక సీనియర్ రైతు నాయకుడు తన ప్రాణాలను ఫణంగా పెట్టాడు. రైతులకు దర్శనం ఇవ్వాలనే ఆయన మనోభావాలను గౌరవిస్తూ జనవరి 4న ఖనౌరీ మోర్చా వద్ద రైతులు భారీ జనసమీకరణను ఉద్దేశించి డల్లేవాల్ ఒక ముఖ్యమైన సందేశం ఇవ్వనున్నారు' అని కోహర్ చెప్పారు. రిటైర్డ్ డిజిపి జస్కరన్ సింగ్ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వ బృందం గత కొద్ది రోజులుగా సమావేశం అవుతోందన్న విషయాన్ని ప్రస్తావించగా ఖనౌరీ వద్ద రైతు నాయకులతో చర్చలు జరుపుతున్నప్పటికీ దానిపై స్పష్టత వస్తే రెండు రైతు ఫోరమ్స్ ఒక స్పష్టమైన వైఖరిని ప్రకటిస్తాయని కోహర్ చెప్పారు. రైతు నేత కోహర్ మాట్లాడుతూ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న డల్లేవాల్ బరువును కోల్పోతున్నారని, ఆయన రక్తపోటులో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, చాలా రోజుల పాటు దీక్ష చేస్తున్నందువల్ల కిడ్నీ, లివర్‌పై వ్యతిరేక ప్రభావం పడిందని కోహర్ తెలియజేశారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com